మహా సిటీ
నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
నవంబరు, 2024 సంపుటి 14 , సంచిక 6
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LANDMARK
The Great Upgrade

ASBL LANDMARK
The Great Upgrade

ASBL
LANDMARK
The Great Upgrade

Kukatpally, Y Junction




~~8.5% Interest on Home Loan~~
Enjoy **0%** monthly interest on your Home Loan!
*Only for the first 100 buyers

Scan this QR to enjoy **the great upgrade**!


ASBL
LANDMARK
THE GREAT
UPGRADE
6.6 Sprawling Acres
G+19 & 20 Floors
3, 3.5, 4 BHKs
*Artistic Representation
CLUBHOUSE
to House is your NEW and improved
LIFESTYLE
Designed to give you more ameneties per flat, with 35+ Amenities to cater to your every want. Including - Temple and Cultural Workshop, Party Halls and a Panchatantra Kids play area and many more...
0
ZERO BURDEN OFFER!
Where we reimburse your monthly Home Loan interest!
Scan this QR to enjoy the great upgrade!
*T&C Apply
asbl.in/landmark
080 452 48944
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP
A project by Kleitos Ventures Pvt Ltd (A subsidiary of Ashoka Builders India Pvt Ltd)

ASBL
LANDMARK
The Great Upgrade

మహా సిటీ

# నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

నవంబరు, 2024 సంపుటి 14 , సంచిక 6

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL
LANDMARK
The Great Upgrade



అమెరికా అధ్యక్షుడిగా మరోసారి ట్రంప్ ఎన్నిక 7వ పేజీలో...



లోకేశ్ అమెరికా పర్యటన విజయవంతం... 11 వ పేజీలో...



దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం... బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ 4 వ పేజీలో...



'పుష్ప 2 రికార్డులు... సంచలనాలు 16వ పేజీలో...




చికాగో ఆంధ్ర సంఘం సాంస్కృతిక దినోత్సవ వేడుకలు 16 వ పేజీలో...



ఘనంగా సింగపూర్ తెలుగు బ్రాహ్మణ సమాజం దశ వర్ష వార్షికోత్సవము 15వ పేజీలో...

# దౌత్యంతోనే సమస్యలకు పరిష్కారం... బ్రిక్స్ సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ



రష్యాలోని కజన్ నగరంలో అక్టోబర్ 22, 23 తేదీల్లో జరిగిన 16వ 'బ్రిక్స్' సదస్సులో ప్రధాని మోదీ ప్రసంగించారు. బ్రిక్స్ అనేది విభజన సంస్థ కాదని, మొత్తం మానవాళి ప్రయోజనాల కోసం పనిచేస్తే సంస్థ అనే సందేశాన్ని ప్రపంచానికి ఇవ్వాలని కూటమికి సూచించారు. 'గ్లోబల్ డెవలప్‌మెంట్, భద్రత కోసం బహుళపక్షవాదాన్ని బలోపేతం చేయడం' అనే థీమ్‌తో జరిగే ఈ సమ్మిట్ లో పలు కీలక ప్రపంచ సమస్యలపై చర్చించారు.


ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడుతూ, భారతదేశం దౌత్యం, చర్చలకు మద్దతు ఇస్తుందని, యుద్ధానికి కాదని పునరుద్ఘాటించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియా కల్లోల పరిస్థితులు, ఆర్థిక అస్థిరతలు, వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి పలు సమస్యలపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచాన్ని సరైనమార్గంలో తీసుకువెళ్లడంలో బ్రిక్స్ సానుకూలపాత్ర పోషిస్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. "కొవిడ్ వంటి సవాళ్లను ఎదుర్కొన్నట్టుగానే.. మనం భవిష్యత్తు తరాలకు కొత్త అవకాశాలను సృష్టించగలం. అలాగే ఉగ్రవాదం, ఉగ్ర సంస్థలకు వనరులను సమకూర్చడాన్ని కట్టడి చేసే విషయంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించొద్దు. ఉగ్రవాదాన్ని ఉగ్రవాదంగానే చూడాలి. మన దేశాల్లో యువతను అతివాదభావ జాలం వైపు మరల్చే చర్యలను అడ్డుకునే విషయంలో చురుగ్గా వ్యవహరించాలి.
ఏ సమస్యకైనా యుద్ధాలతో పరిష్కారం లభించదని స్పష్టంచేశారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకడానికి శాంతి చర్చలకు శ్రీకారం చుట్టాలని ఇరుపక్షాలకు పిలుపునిచ్చారు.
ప్రపంచవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న యుద్ధాలు, సంఘర్షణలు, ఆర్థిక అనిశ్చితి, వాతావరణ మార్పులు, ఉగ్రవాదం వంటి సవాళ్లపై మోదీ ఆందోళన వ్యక్తంచేశారు. ప్రపంచాన్ని సరైన మార్గంలో నడిపించేలా బ్రిక్స్ సానుకూల పాత్ర పోషించగలదని చెప్పారు. బ్రిక్స్ వైవిధ్యంతో కూడిన, సమగ్ర వేదిక అని వివరించారు.
"యుద్ధానికి కాదు.. చర్చలు, దౌత్యానికే మా మద్దతు ఉంటుంది. కోవిడ్-19 సంక్షోభాన్ని మనమంతా కలిసికట్టుగా అధిగమించాం అదే తరహాలో ముందు తరాలకు సురక్షితమైన, బలమైన, సౌభాగ్యవంతమైన భవిష్యత్తును అందించడానికి నూతన అవకాశాలు మనం సృష్టించగలం. ప్రస్తుత సవాళ్ల నేపథ్యంలో బ్రిక్స్‌పై ప్రపంచ దేశాలకు ఎన్నో అంచనాలున్నాయి. వాటిని నెరవేర్చేలా మనం పనిచేయాలి. ఉగ్రవాద భూతాన్ని అంతం చేయడానికి అన్ని దేశాలూ కలిసికట్టుగా కృషి చేయాలి. ఈ విషయంలో ద్వంద్వ ప్రమాణాలు పనికిరావు. అందరూ ఒకే ఆలోచనతో ఉంటేనే లక్ష్యం సాధించడం సులువవుతుంది. యువతను ఉగ్రవాదం, తీవ్రవాదం వైపు మళ్లించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. వాటిని అడ్డుకోవడానికి కఠిన చర్యలు అవసరం. అంతర్జాతీయ ఉ



గ్రవాదానికి వ్యతిరేకంగా ఐక్యరాజ్యసమితిలో సమగ్ర తీర్మానం చేసేలా మనమంతా కలిసి ఒత్తిడి పెంచాలి. అలాగే సైబర్ భద్రత, సురక్షితమైన కృత్రిమ మేధ(ఏఐ) వినియోగం కోసం మనం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, ప్రపంచ వాణిజ్య సంస్థతోపాటు ఇతర అంతర్జాతీయ సంస్థల్లో సమగ్ర సంస్కరణలు అవసరం. నిర్దిష్ట గడువులోగా సంస్కరణలు వచ్చేలా మనం ఉమ్మడిగా ముందుకు సాగాలి. బ్రిక్స్‌లో మన ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లే విషయంలో అప్రమత్తంగా ఉండాలి. అంతర్జాతీయ సంస్థలకు బ్రిక్స్ ప్రత్యామ్నాయం అనే భావన రాకూడదు. ఆయా సంస్థలను సంస్కరించే వేదిక అనే అభిప్రాయం అందరిలోనూ కలగాలి. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడాన్ని మనం కర్తవ్యంగా స్వీకరించాలి. ఆహార భద్రత, ఇంధన భద్రత, ఆరోగ్య సంరక్షణ, నీటి సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలి. బ్రిక్స్‌లోకి మరికొన్ని భాగస్వామ్య దేశాలను ఆహ్వానించడానికి భారత్ సిద్ధంగా ఉంది. ఈ విషయంలో కూటమి దేశాలు ఏకాభిప్రాయంతో నిర్ణయం తీసుకోవాలి. అదేసమయంలో బ్రిక్స్ వ్యవస్థాపక సభ్యదేశాలను గౌరవించాలి" అని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టంచేశారు.

బ్రిక్స్(బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌతాఫ్రికా) కూటమిలో చేరేందుకు గ్లోబల్ సౌత్ దేశాలు ఎంతగానో ఆసక్తి చూపుతున్నాయని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ చెప్పారు. ఈ విషయంలో ఆయా దేశాల నుంచి వస్తున్న విజ్ఞప్తుల పట్ల చురుగ్గా స్పందించాలని కూటమిలోని సభ్యదేశాలకు సూచించారు. కొత్త దేశాలను కూటమిలో భాగస్వాములుగా చేర్చుకోవాలని బ్రిక్స్ ప్రస్తుత సదస్సులో నిర్ణయించినట్లు తెలిపారు. బ్రిక్స్‌లో తాజాగా ఈజిప్టు, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) సభ్యదేశాలుగా చేరాయి. బ్రిక్స్ ప్రయాణంలో ఇదొక కీలకమైన ఘట్టమని జిన్‌పింగ్ చెప్పారు. ఆయన బుధవారం బ్రిక్స్ సదస్సులో మాట్లాడారు. వచ్చే ఐదేళ్లలో బ్రిక్స్ దేశాల్లో 10 ఓవర్సీస్ లెర్నింగ్ సెంటర్లు ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. వీటిలో ఉపాధ్యాయులకు, విద్యార్థులకు శిక్షణ ఇస్తామని తెలిపారు.

భారత ఆర్థిక ప్రగతి అద్భుతమంటూ బ్రిక్స్ సదస్సు వేదిక సాక్షిగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రస్తుతించారు. ఈ విషయంలో బ్రిక్స్ దేశాలకు భారత్ ఆదర్శంగా నిలిచిందన్నారు. "హెచ్చు వృద్ధి రేటు సాధించాల్సిన అవసరాన్ని గురించి దేశాధినేతలుగా మనమంతా తరచూ మాట్లాడుతుంటాం. ప్రధాని మోదీ దాన్ని విజయవంతంగా సాధించి చూపిస్తున్నారు. 7.5 శాతం వృద్ధి రేటుతో భారత్‌ను మనందరికీ ఆదర్శంగా నిలిపారు. ఆయన సాధిస్తున్న విజయాలకు అభినందనలు. బ్రిక్స్ సదస్సులో పాల్గొన్నందుకు మోదీకి ధన్యవాదాలు" అన్నా రు. ద్వైపాక్షిక వర్తకంలో భారత్, రష్యా సాధిస్తున్న వృద్ధి పట్ల పుతిన్ సంతృప్తి వెలిబుచ్చారు.
బ్రిక్స్ సదస్సు అనంతరం కూటమి నేతలు ఒక ఉమ్మడి డిక్లరేషన్ విడుదల చేశారు. ఉగ్రవాదాన్ని 'ఉమ్మడి ముప్పు'గా పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని నియంత్రించడానికి నిర్ణయాత్మక చర్యలు చేపట్టాలని తీర్మానించారు. ఉగ్రవాదం అనేది ఏ ఒక్క మతం, జాతీయత, నాగరికతకు సంబంధించింది కాదని ఉద్ఘాటించారు. అది ఏ రూపంలో ఉన్నా ఖండించాల్సిందేనని తేల్చిచెప్పారు. ఉగ్రవాద నియంత్రణ చర్యలను మరింత బలోపేతం చేయాలని బ్రిక్స్ కూటమి నేతలు నిర్ణయించారు. ప్రపంచానికి ముప్పుగా మారిన వాతావరణ మార్పులను కూడా డిక్లరేషన్‌లో ప్రస్తావించారు. అజర్‌బైజాన్‌లో జరగబోయే కాప్-29 సదస్సులో వాతావరణ మార్పులకు సంబంధించి ఒక పరిష్కారం మార్గం వెలువడే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తున్నామని తెలిపారు





# సర్కారుపై బీజేపీ పోరుబాట

తెలంగాణలో భారతీయ జనతా పార్టీ పోరుబాటకు సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలతో పాటు ఎన్నికల హామీలను అమలుచేయకపోవటాన్ని ఎండగడుతూ డిసెంబర్ మొదటివారంలో అసెంబ్లీ నియోజకవర్గాల్లో పాదయాత్రలు, సభలు నిర్వహించాలని బీజేపీ నిర్ణయించింది. వచ్చే నాలుగేళ్లపాటు (2028లో అసెంబ్లీ ఎన్నికల వరకు) నిరంతరం ప్రజల్లోనే ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాడాలని తీర్మానించింది. నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన రాష్ట్ర పార్టీ సంస్థాగత ఎన్నికల స్టేట్ లెవల్ వర్క్ షాప్ లో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నందున శనివారం రాష్ట్రంలోని ధాన్యం కోనుగో లు కేంద్రాలను పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్యనేతలు సందర్శించాలని నిర్ణయించారు. మూసీ పరీవాహక ప్రాంతాల్లో నివసించాలని ప్రతి పక్షాలకు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరిన నేపథ్యంలో.. ఆ ప్రాంతాల్లోని ఇళ్లల్లో బీజేపీ నేతలు 'మూసీ నిద్ర' చేసి అక్కడి ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను సర్కార్ దృష్టికి తీసుకురావాలని నిర్ణయించారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీది నుండి పొయ్యిలో పడ్డట్టుగా తయారైందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై 11 నెలల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతి రేకత వచ్చిందని తెలిపారు. గతంలో తెలంగాణను పట్టి పీడించిన బీఆర్ఎస్ రూ.7 లక్షల కోట్ల అప్పు చేస్తే, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భూము లు తాకట్టు పెట్టి అప్పుల కోసం అన్వేషణ సాగి స్తోందని మండిపడ్డారు. ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బీజేపీనే సరైన రాజకీయ ప్రత్యామ్నాయమని తేలిపోయిందని అన్నారు.

'మూసీ ప్రక్షాళన చేయాల్సిందే.. శుద్ధ నీళ్లు ఇవ్వాల్సిందే.. కృష్ణా, గోదావరి నుండి నీటిని తీసుకొచ్చినా అభ్యంతరం లేదు. అయితే ఒక్క ఇల్లు కూలగొట్టినా ఊరుకునేది లేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒప్పుకోం' అని కిషన్‌రెడ్డి స్పష్టంచేశారు. పార్టీ వర్క్‌షాప్ అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించా రు. కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని, స్థా నిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను ఖతం చేస్తామని ప్రకటించారు. త్వరలో రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభిస్తారని తెలిపారు.

# విద్యార్థులు చదువులో బాగా రాణించాలి...రేవంత్ రెడ్డి



విద్యార్థులు చదువులో రాణించాలని, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. గత పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన విద్యావ్యవస్థలో సమూల మార్పులు వస్తున్నాయని, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో డ్రాపౌట్స్ తగ్గించేందుకు యువత కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ హాస్టళ్ల విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచిన నేపథ్యంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులు తరలివచ్చి జూబ్లీహిల్స్ నివాసంలో ఇటీవల సీఎంను కలిశారు. సీఎం రేవంత్ వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. విద్యావ్యవస్థ మెరుగుదలకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించడం, స్కిల్ యూనివర్సిటీ, ఐటీఐలను ఏటీసీలుగా మార్చడం, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు తదితర అంశాలను ప్రస్తావించారు. డ్రాపౌట్‌లను తగ్గించేందుకు యువజన సంఘాలు చొరవ తీసుకోవాలని.. గంజాయి, డ్రగ్స్ వంటి వ్యసనాల బారిన పడొద్దని కోరారు. రాజకీయ పార్టీల రెచ్చగొట్టే ప్రకటనలను నమ్మవద్దని విద్యార్థులు, నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని హితవు చెప్పారు.



# ఆంధ్రప్రదేశ్ లో టాటా గ్రూపు సంస్థల బారి పెట్టుబడులు

టాటాగ్రూప్ సంస్థల ఛైర్మన్ చంద్రశేఖరన్ తో ఏపీ సీఎం చంద్రబాబు , మంత్రులు భేటీ అయ్యారు. ఏపీ అభివృద్ధికి సంబంధించిన కీలక రంగాలపై చర్చలు జరిపారు. విశాఖలో టీసీఎస్ కొత్త ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనుంది. విశాఖలో టీసీఎస్ ద్వారా 10 వేల ఉద్యోగాలు రానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా మరో 20 హొటళ్లు ఏర్పాటుకు టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. అలాగే రూ.40 వేల కోట్ల పెట్టుబడితో టాటాపవర్ సోలార్, విండ్ ప్రాజెక్టుల ఏర్పాటుపై చర్చ జరిగింది

# కుల గణనలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ : రాహుల్



తెలంగాణ పర్యటనకు వచ్చిన రాహుల్ గాంధీ తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన కులగణన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కులగణనలో తెలంగాణ దేశానికే రోల్ మోడల్ అని రాహుల్ గాంధీ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ సర్వే పట్ల చాలా సంతోషంగా ఉ ందన్నారు. బోయినపల్లిలోని ఐడియాలజీ సెంటర్లో మేధావులు, బీసీ సంఘాలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. దేశంలో కుల వివక్ష ఉన్న మాట వాస్తవమేనన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాల కంటే భారత్‌లో కుల వివక్ష ఎక్కువగా ఉందని అన్నారు.

# మహా సిటీ

RNI APTEL/2010/34498

Voume:14 November: 2024 Issue:6

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Executive Editor
Thammineni Mallikarjun

Manager Advertising
Krishna
M Venkat Rao

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44






# భవిష్యత్ లో ఏపీ లో టూరిజం ఒక్కటే

ఆంధ్రప్రదేశ్‌ను అన్నీ రంగాల్లో అభివృద్ధి చేస్తానని, అలాగే టూరిజం రంగంలో కూడా ఎపి అగ్రగామిగా ఉండేలా కృషి చేస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు భవిష్యత్ అంతా పర్యాటకానిదే అని పేర్కొన్నారు. భవిష్యత్‌లో ఏ యిజం ఉండదని, టూరిజం ఒక్కటే ఉంటుందని పేర్కొన్నారు. దేశంలో తొలిసారి 'సీ ప్లేన్ సర్వీస్ లను విజయవాడ పున్నమిఘాట్ లో లాంచనంగా ప్రారంభించారు.. అనంతరం విజయవాడలోని పున్నమిఘాట్ నుంచి శ్రీశైలం వరకు సీఎం చంద్రబాబు, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ అధికారులు ఈ సీ ప్లేన్ ఇందులో ప్రయాణించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, తక్కువ సమయంలోనే అత్యున్నత స్థానానికి ఎదిగిన వ్యక్తి రామ్మోహన్ నాయుడు అని కేంద్ర మంత్రివర్గంలో అత్యంత యువకుడాయన అని కొనియాడారు. సివిల్ ఏవియేషన్ ను అద్భుతంగా నడిపిస్తున్నారని ప్రశంసించారు. వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి ప్రజలు ఆక్సీజన్ ఇచ్చారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన వ్యవస్థను గాడిలో పెడుతున్నామని వ్యాఖ్యానించారు. ఇంతకాలం ఏపీని చూసి అవహేళన చేశారని అన్నారు. తమ ప్రభుత్వంలో ఏపీకి మళ్లీ నంబర్ వన్ బ్రాండ్ తీసుకువస్తామని చెప్పారు. ఏపీలో ప్రజలు గెలిచారని, రాష్ట్రాన్ని నిలబెట్టారని అన్నారు. ప్రభుత్వ విధానాలు చాలా ముఖ్యమని, ప్రభుత్వం నిర్ణయాల వల్ల భావి తరాలకు భవిష్యత్ ఉంటుందన్నారు. తాను 20 ఏళ్ల క్రితమే ఐటీ గురించి ప్రస్తావిస్తే ఐటీ తిండి పెడుతుందా అని ఎద్దేవా చేశారని అన్నారు. కానీ ఆ రోజు వేసిన ఫౌండేషన్ వల్లనే తెలుగు వాళ్లు అమెరికాలో ఐటీలో పనిచేస్తున్నారని చెప్పారు. అమెరికాలో పర్ కాపిటాలో కూడా భారతీయులే ముందున్నారని అన్నారు. ఏపీ నుండి వెళ్లినవాళ్లు లక్షా ఇరవై వేలు సంపాదిస్తున్నారని అన్నారు. అమెరికాలో ఉన్నా విజయవాడలో ఉన్నా ఆదాయం పెంచేందుకు ప్రయత్నించాన్నారు. ఏపీలో పుట్టిన వాళ్లు ఇక్కడ రాణించరు కానీ పక్క రాష్ట్రాల్లో, ఇతర ప్రాంతాల్లో రాణిస్తారని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోనే వనరులు ఉన్నాయని, సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు.

# నామినేటెడ్ పోస్టుల నియామకాలు...



టీడీపీకి వెన్నుదన్నుగా ఉంటూ కష్టపడి పనిచేసిన వారిని, ఇన్‌చార్జిలుగా ఉంటూ సీట్లు త్యాగం చేసిన వారిని నామినేటెడ్ పదవులు వరించాయి. అలాగే మిత్రపక్షాలు జనసేన, బీజేపీకి సముచిత ప్రాధాన్యం దక్కింది. కూటమి ప్రభుత్వం రెండో విడతలో మొత్తం 59 సామాజిక వర్గాల సంక్షేమ కార్పొరేషన్లు, అభివృద్ధి సంస్థలకు చైర్మన్లను నియమించింది. టీడీపీ మిత్రపక్షాలు జనసేనకు 10, బీజేపీకి 3 నామినేటెడ్ పదవులు దక్కాయి. రాజకీయాలకు అతీతంగా ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే సలహాదారు పదవిలో కేబినెట్ ర్యాంక్‌తో నియమించారు.గత టీడీపీ ప్రభుత్వంలో కూడా ఆయనకు సాంస్కృతిక సలహాదారుడి పదవి ఇచ్చినా సున్నితంగా తిరస్కరించారు. శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫకు ముస్లిం మైనారిటీ వ్యవహారాల సలహాదారుగా కేబినెట్ ర్యాంక్‌తో నియమించారు. 3 రాజధానుల బిల్లును ఆమోదించాలంటూ గత ప్రభు త్వం ఎన్ని ఒత్తిళ్లు తీసుకొచ్చినా, మంత్రులు వ్యక్తిగత దూషణలకు దిగినా విధి నిర్వహణలో ఆయన నిక్కచ్చిగా వ్యవహరించారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి బీసీలు, వివిధ సామాజిక వర్గాలు, సీనియర్లు, యువతకు ఈ జాబితా లో స్థానం దక్కింది. బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా ఉన్న వీరంకి గురుమూర్తిని ఏపీ గౌడ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పదవిలో నియమించారు. టీడీపీ నాయకురాలు మంజులారెడ్డికి శిల్పారామం, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ సాంస్కృతిక సొసైటీ చైర్‌పర్సన్ పదవి దక్కింది. ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో మాచర్ల పోలింగ్ బూత్‌కు ఏజెంట్‌గా వెళ్తున్న మంజులారెడ్డిని పిన్నెల్లి ముఠా దారికాచి కత్తులతో విచక్షణా రహితంగా దాడి చేసి నా ఆమె తలకు కట్టు కట్టుకుని మరీ పార్టీ కోసం పనిచేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో పలుమార్లు భౌతికదాడులను ఎదుర్కొని పార్టీకి పనిచేసిన కొమ్మారెడ్డి పట్టాభిరామ్, చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఐటీ ఉద్యోగులను ఏకం చేసి పోరాడిన పొడపాటి తేజస్వినికి నామినేటెడ్ పదవులు దక్కాయి. పార్టీ అధినేత వాహనశ్రేణికి పైలట్‌గా స్కూటర్‌పై వేల కిలోమీటర్లు ప్రయాణించిన దివ్యాంగుడు గోనుగుంట్ల కోటేశ్వరరావుకు నామినేటెడ్ పదవి లభించింది.






# అమెరికా అధ్యక్షుడిగా మరోసారి ట్రంప్ ఎన్నిక



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ మరోసారి సమరోత్సాహంతో దూసుకొచ్చారు. 78 ఏళ్ల వయసులో అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించారు. సరిగ్గా నాలుగేళ్ల తర్వాత మరోసారి వైట్‌హౌస్‌లో కాలు పెట్టబోతున్నారు. ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తూ.. డెమొక్రాట్లను కంగుతినిపిస్తూ అమెరికా అధ్యక్ష పీఠంపై పాగా వేశారు. ఓడిపోయినప్పటి నుంచి పట్టువదలని విక్రమార్కుడిలా పోరాడి అనుకున్నది సాధించారు. చరిత్ర సృష్టించారు. ఎప్పుడో 131 సంవత్సరాల కిందట నాలుగేళ్ల విరామం తర్వాత అధ్యక్షుడిగా ఎన్నికైన క్లీవ్‌లాండ్ సరసన చేరారు. ఇలా అమెరికా అధ్యక్షుడిగా విరామం తర్వాత మళ్లీ ఎన్నికవడం ఇది రెండోసారి మాత్రమే. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ దుమ్ము రేపారు. హోరాహోరీ పోరు తదితర విశ్లేషణలన్నింటినీ తోసిరాజంటూ డెమొక్రాట్ల అభ్యర్థి, ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌పై ఘనవిజయం సాధించారు. వెల్లడైన ఫలితాల్లో విజయానికి కావాల్సిన 270 ఎలక్టోరల్ కాలేజీ ఓట్ల మార్కును ట్రంప్ అలవోకగా దాటేశారు. తద్వారా నాలుగేళ్ల విరామం తర్వాత రెండోసారి అధ్యక్ష పీఠాన్ని చేజిక్కించుకున్నారు. గ్రోవర్ క్లీవ్‌లాండ్ తర్వాత అమెరికా చరిత్రలో ఈ ఘనత సాధించిన ఏకైక నేతగా నిలిచారు. ఆ క్రమంలో పలు ఇతర రికార్డులూ సొంతం చేసుకున్నారు. అత్యంత ఎక్కువ వయసులో అమెరికా అధ్యక్షునిగా ఎన్నికైన వ్యక్తిగా కూడా 78 ఏళ్ల ట్రంప్ నిలిచారు. క్రిమినల్ అభియోగాల్లో దోషిగా తేలిన ఏకైక మాజీ అధ్యక్షునిగా ట్రంప్ ఇప్పటికే చెత్త రికార్డును మూటగట్టుకోవడం తెలిసిందే. తాజా విజయంతో అలాంటి చరిత్రతో అధ్యక్ష ఎన్నికల్లో నెగ్గిన తొలి నేతగా కూడా నిలిచారు. పైగా పాపులర్ ఓటు కూడా గెలుచుకోవడంతో ట్రంప్ విజయానికి పరిపూర్ణత చేకూరినట్టయింది. 2016లో ట్రంప్ తొలిసారి అధ్యక్షునిగా నెగ్గినప్పుడు ఆయన కంటే ప్రత్యర్థి హిల్లరీ క్లింటన్‌కు 28 లక్షల ఓట్లు ఎక్కువగా రావడం తెలిసిందే. ఈసారి మాత్రం దేశవ్యాప్తంగా పోలైన ఓట్లలో ట్రంప్ ఇప్పటికే హారిస్ కంటే ఏకంగా 50 లక్షలకు పై చిలుకు ఓట్ల మెజారిటీ సాధించారు. 20 ఏళ్ల తర్వాత ఈ ఘనత సాధించిన రిపబ్లికన్ అధ్యక్షునిగా నిలిచారు. అంతేగాక తనకు మాయని మచ్చగా మిగిలిన 2020 అధ్యక్ష ఎన్నికల ఓటమి తాలూకు చేదు గుర్తులను కూడా ఈ గెలుపుతో చెరిపేసుకున్నారు. బైడెన్ విజయాన్ని తిరస్కరిస్తూ తన మద్దతుదారులను క్యాపిటల్ హిల్‌పై దాడికి ఉసిగొల్పి క్రిమినల్ కేసుల్లో ఇరుక్కోవడంతో ట్రంప్ రాజకీయ భవితవ్యం ముగిసినట్టేనని అంతా భావించారు. అలాంటి స్థితి నుంచి పుంజుకుని నాలుగేళ్ల తర్వాత ఆయన సాధించిన ఘనవిజయం రిపబ్లికన్ పార్టీలో ఆనందోత్సాహాలు నింపగా 60 ఏళ్ల హారిస్ ఓటమితో డెమొక్రాట్లు తీవ్ర నైరాశ్యంలో మునిగిపోయారు.

విజయం ఖాయం కాగానే ట్రంప్ తన భార్య మెలానియాను ఆప్యాయంగా అక్కున చేర్చుకుని ముద్దాడారు. ఫ్లోరిడాలోని తన వెస్ట్‌పామ్ బీచ్ నివాసం వెలుపల భారీగా గుమిగూడిన అభిమానులకు అభివాదం చేశారు. రన్నింగ్‌మేట్ జేడీ వాన్స్‌తో తన ఆనందాన్ని పంచుకున్నారు. అనంతరం కుటుంబంతో కలిసి అమెరికా ప్రజలనుద్దేశించి ఉద్వేగపూరిత ప్రసంగం చేశారు. అమెరికా ఇలాంటి విజయం ఎన్నడూ చూడలేదని డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికన్లకు సువర్ణయుగం రాబోతోందన్నారు. మెజార్టీ ఎలక్ట్రోరల్ ఓట్లు సాధించిన అనంతరం ఫ్లోరిడాలోని తన పామ్ బీచ్ లో ప్రసంగించిన కాబోయే అధ్యక్షుడు ట్రంప్ తొలి ప్రసంగం చేశారు..

'అందరికీ ధన్యవాదాలు' అంటూ ట్రంప్ తన విజయోత్సవ ప్రసంగాన్ని ప్రారంభించారు. అమెరికాకు మంచి రోజులు వచ్చాయని, స్వర్ణయుగం రాబోతోందని ట్రంప్ తన విజయాన్ని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. అధ్యక్ష ఎన్నికల్లో ఎలక్టోరల్ ఓట్లతో పాటు పాపులర్ ఓట్లలోనూ తనకు ఎక్కువ ఓట్లు పోలయ్యాయని చెప్పారు. తన గెలుపుతో అమెరికాకు మేలు జరుగుతుందని, తన విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలని చెప్పారు. స్వింగ్ రాష్ట్రాల్లో ఊహించిన దానికన్నా ఎక్కువ ఓట్లు వచ్చాయని, అమెరికా ప్రజలు ఇంతటి విజయాన్ని ఎన్నడూ చూడలేదని పేర్కొన్నారు.

ఎన్నికల ప్రచారంలో తనపై జరిగిన హత్యాయత్నం ఘటననూ ట్రంప్ ప్రస్తావించారు. 'అమెరికాకు, అమెరికన్లకు సేవ చేయడానికే దేవుడు నా ప్రాణాలు కాపాడాడని చాలామంది నాతో చెప్పారు. ఆ రోజు జరిగిన హత్యాయత్నం నుంచి తనను ప్రాణాలతో బయటపడేయడం వెనకున్న కారణం ఇదే. దేశాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత నాపై ఉందనే కాపాడాడు. ఇప్పుడు ఆ బాధ్యతను నెరవేర్చే సమయం వచ్చింది. దేశానికి సేవ చేసుకోవాల్సిన సమయం వచ్చింది. మీరు, నేను, మనమంతా కలిసి అమెరికాను గ్రేట్‌గా తీర్చిదిద్దుకుందాం' అంటూ ట్రంప్ భావోద్వేగానికి గురయ్యారు. ఇక అమెరికాలోకి అక్రమ వలసలు ఉండవు. అందరూ చట్టబద్ధంగానే రావాల్సి ఉంటుంది. సరిహద్దులు మూసివేస్తా. అక్రమ వలసలు అడ్డుకుంటాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేస్తానంటూ చెప్పారు. 'నా విజయంలో నా వెన్నంటి ఉన్న నా కుటుంబానికి కృతజ్ఞతలు. ఇది మొత్తం అమెరికన్లు గర్వించే విజయం. వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థి జేడీ వాన్స్, ఆయన భార్య ఉషా చిలుకూరి బాగా పనిచేశారు. ఉపాధ్యక్ష అభ్యర్థిగా వాన్స్ ఎంపిక సరైనదేనని తేలింది.



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను ట్రంప్ సొంతం చేసుకుని 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలందరి స్వేచ్ఛ, న్యాయం, అవకాశాలు , గౌరవం కోసం పోరాటం కొనసాగిస్తానన్నారు. ప్రజాస్వామ్యం, చట్టబద్ధ పాలన, సమాన న్యాయం కోసం శ్రమిస్తూనే ఉంటానన్నారు. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని, కానీ దానర్థం గెలవలేమని కాదని హారిస్ పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం భవిష్యత్ కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావలసిన సమయం ఇదేనని తన మద్దతు దారులకు పిలుపునిచ్చారు.

## మోదీ అభినందనలు...



అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ ఫలితాల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం ఖాయమైపోయింది. దీంతో రెండోసారి అధ్యక్ష పీఠం ఎక్కేందుకు ఆయన సిద్ధమయ్యారు. అమెరికా అధ్యక్షుడి ఎన్నికల్లో విజయం సాధించి, మరోసారి బాధ్యతలు చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ అభినందనలు తెలిపారు. చారిత్రాత్మక ఎన్నికల్లో విజయం సాధించిన నా మిత్రుడు ట్రంప్‌కు హృదయపూర్వక అభినందనలు అని ట్విటర్‌లో పేర్కొన్నారు.

'మీ గత పదవీకాలంలో సాధించిన విజయాల మాదిరి.. ఈసారి కూడా భారత్, అమెరికా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు మా సహకారాన్ని పునరుద్ధరించడానికి ఎదురుచూస్తున్నాను. ఇద్దరం కలిసి ఇరు దేశాల ప్రజల అభివృద్ధికి, ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సును పెంపొందించడానికి కృషి చేద్దాం' అని పేర్కొన్నారు.



# వాన్స్ తెలుగువారి అల్లుడే!

అమెరికా ఉపాధ్యక్ష పదవిని అధిరోహించబోతున్న రిపబ్లికన్ నేత జేడీ వాన్స్ తెలుగు వారి అల్లుడే. ఆయన భార్య చిలుకూరి ఉషాబాల తెలుగు సంతతికి చెందిన వారే కావడం విశేషం. దీంతో ఆంధ్రా అల్లుడు జేడీ వాన్స్ అమెరికా వైస్ ప్రెసిడెంట్ అయ్యారు. ఇక ఉష చిలుకూరి అమెరికాకు సెకండ్ లేడీగా వ్యవహరించనున్నారు. ఒహాయో రాష్ట్ర సెనేటర్‌గా జేడీ వాన్స్‌ను ఉపాధ్య అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ ఎంపిక చేశారు. 38 ఏళ్ల ఉషా అమెరికాలో జన్మించినప్పటికీ ఆమె తాత, ముత్తాలది మాత్రం ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం వడ్లూరు గ్రామమని ఆ గ్రామపెద్దలు చెబుతున్నారు. చిలుకూరి ఉషాబాల ముత్తాత రామశాస్త్రి కొంత భూమిని గ్రామంలో ఆలయం కోసం దానంగా ఇచ్చారు. ఆ స్థలంలోనే గ్రామస్తుల సహకారంతో సాయిబాబా ఆలయం, మండపాన్ని నిర్మించారు. వాన్స్ ఉపాధ్యక్షుడిగా ఎన్నివడంపై వడ్లూరు వాస్తవ్యులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయ విశ్రాంత తెలుగు అధ్యాపకురాలు శాంతమ్మ మరిది రామశాస్త్రి కుమారుడు రాధాకృష్ణ. ఆ రాధాకృష్ణ కూతురే ఉష. ఉషా తల్లిదండ్రులు రాధాకృష్ణ, లక్ష్మి 1980లలోనే అమెరికాలో స్థిరపడ్డారు. వీళ్ల సంతానం ముగ్గురిలో ఉషా ఒకరు. కృష్ణాజిల్లా ఉయ్యూరు మండలం సాయిపురం గ్రామంలోనూ ఉష పూర్వీకులున్నారు. ఆమెకు తాత వరసైన రామ్మోహనరావు కుటుంబం ప్రస్తుతం ఈ గ్రామంలోనే నివసిస్తోంది. ఉష పూర్వీకులు దశాబ్దాల కిందటే ఇతర ప్రాంతాలకు వెళ్లిపోగా సాయిపురంలో 18వ శతాబ్దంలో చిలుకూరి బుచ్చిపాపయ్య శాస్త్రి నివసించారు. ఆయన వంశవృక్షమే శాఖోపశాఖలుగా, కుటుంబాలుగా విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, చెన్నై నగరాలుసహా అమెరికా, ఇతర దేశాల్లో స్థిరపడ్డారు. ఉషా ముత్తాత వీరావధాన్లుకు ఐదుగురు సంతానం. రామశాస్త్రి, సూర్యనారాయణ శాస్త్రి, సుబ్రహ్మణ్యశాస్త్రి, వెంకటేశ్వర్లు, గోపాలకృష్ణమూర్తి. వీరందరూ ఉన్నత విద్యావంతులే. ఉష కారణంగా వడ్లూరు గ్రామం పేరు ప్రపంచవ్యాప్తంగా మార్మోగిపోతోందని గ్రామ మాజీ సర్పంచ్ పి.శ్రీనివాసరాజు ఆనందం వ్యక్తంచేశారు.

అమెరికా అధ్యక్షుడి భార్యను ప్రథమ మహిళగా, ఉపాధ్యక్షుడి భార్యను సెకండ్ లేడీగా సంబోధించడం అమెరికాలో పరిపాటి. భర్త వాన్స్ వైస్‌ప్రెసిడెంట్‌గా ఎన్నికైన నేపథ్యంలో ఉషా తొలి భారతసంతతి 'సెకండ్ లేడీ'గా చరిత్ర సృష్టించనున్నారు. కాలిఫోర్నియాలోని శాండియాగో ప్రాంతంలో ఉషా జన్మించారు. యేల్ విశ్వవిద్యాలయం నుంచి చరిత్రలో డిగ్రీ పట్టా సాధించారు. కేంబ్రిడ్జ్ వర్సిటీ నుంచి తత్వశాస్త్రంలో మాస్టర్స్ చేశారు. సహాయకురాలిగా న్యాయ సంబంధమైన విభాగాల్లో చాలా సంవత్సరాలు విధులు నిర్వర్తించారు. సుప్రీంకోర్టు ఇద్దరు మాజీ న్యాయమూర్తుల వద్ద పనిచేశారు. గతంలో యేల్ లా జర్నల్‌కు ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా పనిచేశారు. యేల్ వర్సిటీలో లా అండ్ టెక్ జర్నల్‌కు మేనేజింగ్ ఎడిటర్‌గా ఉన్నారు. చివరిసారిగా ముంగర్, టోల్స్,ఓల్సన్ సంస్థలో పనిచేశారు. యేల్ విశ్వవిద్యాలయంలో ఆమె అనేక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.

# ఆరుగురు భారత సంతతి అమెరికన్ల విజయం

అమెరికా అధ్యక్ష అభ్యర్థి ఎన్నికల్లో ఆరుగురు భారతీయ అమెరికన్లు గెలుపొందారు. వీరిలో ఐదుగురు సభ్యులు గత ఎన్నికల్లోనూ గెలిచినవారే కావడం గమనార్హం. గత కాంగ్రెస్ లో అయిదుగురు భారతీయ అమెరికన్ లు సభ్యులుగా ఉండగా.. ఈ సారి ఆ సంఖ్య ఆరుకి పెరిగింది! ఈ జాబితాలో తాజాగా సుహాస్ సుబ్రహ్మణ్యం కలిశారు రాజా కృష్ణమూర్తి, రో ఖన్నా, శ్రీ తానేదార్, డాక్టర్ అమిబెరా, ప్రమీలా జయపాల్ లు గత ఎన్నికలతో పాటు ఈసారీ విజయం సాధించగా.. ఈసారి వారితో పాటు భారతీయ అమెరికన్ న్యాయవాది సుహాస్ సుబ్రహ్మణ్యం వర్జీనియా 10వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి విజయం సాధించారు. ఈ సందర్భంగా.. వర్జీనియా నుంచే కాకుండా అమెరికాలోని తూర్పు తీర ప్రాంతం నుంచి ప్రతినిధుల సభ్యులు ఎన్నికైన తొలి భారతీయ అమెరికన్ గా చరిత్ర సృష్టించారు. ఈయన గతంలో బరక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వైట్ హౌస్ సలహాదారుగా సేవలందించారు.



రాజా కృష్ణమూర్తి,



శ్రీ తానేదార్



రో ఖన్నా



డాక్టర్ అమిబెరా



ప్రమీలా జయపాల్



సుహాస్ సుబ్రహ్మణ్యం

డెమొక్రాట్ అభ్యర్థిగా కాలిఫోర్నియాకు ప్రాతినిధ్యం వహిస్తున్న అమీ బెరా విజయం సాధించారు. రిపబ్లికన్ ప్రత్యర్థి క్రిస్టీన్ బిష్‌ను ఆయన ఓడించారు. యూఎస్ ప్రతినిధుల సభలో ఆయన సీనియర్ భారతీయ అమెరికన్. 2012లో రిపబ్లికన్ అభ్యర్థిని ఓడించిన బెరా 6వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ కు ప్రాతినిధ్యం వహించారు. యూఎస్ ప్రతినిధుల సభకు చేరిన మూడో భారతీయ వ్యక్తిగా నిలిచారు. 1957లో కాలిఫోర్నియా 29వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో కాలు పెట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా దలీప్ సింగ్ సౌంద్ చరిత్ర సృష్టించిన 50 ఏళ్ల తరువాత అమీ బెరా కాంగ్రెస్‌కు ఎన్నికయ్యారు. మొదట స్వల్ప ఓట్ల తేడాతో గెలిచినా.. తరువాత పర్యాయాల్లో ఆధిక్యాన్ని కొనసాగించారు.

మిషిగన్‌లోని పదమూడో కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ఇండియన్ అమెరికన్ కాంగ్రెస్ సభ్యుడు థానేదార్ రెండోసారి ఎన్నికయ్యారు. రిపబ్లికన్ ప్రత్యర్థి మార్టెల్ బివింగ్స్‌ను 35 శాతానికి పైగా ఓట్ల తేడాతో ఓడించారు. తాను అందించిన సేవలు, శ్రామికులు, యూనియన్ల పక్షాన నిలబడటం, అబార్షన్ హక్కుల కోసం పోరాటం తన విజయానికి కారణమని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తనకు మద్దతు తెలిపిన యూనియన్లు, గ్రూపులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా రాజ్యాంగ హక్కులకోసం తాను పోరాడతానని హామీ ఇచ్చారు.

కాలిఫోర్నియాకు ప్రాతినిధ్యం వహిస్తున్న డెమొక్రటిక్ ప్రతినిధి రో ఖన్నా మూడోసారి ఎన్నికయ్యారు. డెమొక్రాట్లకు బలమైన పట్టున్న 17వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్‌లో రిపబ్లికన్ అనితా చెన్‌ను సునాయాసంగా ఓడించారు. 2016లో మైక్ హోండాను ఓడించి ఖన్నా తొలిసారి అమెరికా సభకు ఎన్నికయ్యారు. ఖన్నా హౌస్ ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీలో, పర్యవేక్షణ, జవాబుదారీ కమిటీల్లో పనిచేస్తున్నారు. శాన్ ఫ్రాన్సిస్కోకు దక్షిణాన సిలికాన్ వ్యాలీలోని కొన్ని భాగాలను కలిగి ఉన్న డిస్ట్రిక్ట్.. 1990 నుంచి డెమొక్రాట్లకు కంచుకోటగా ఉంది.

ఇల్లినోయీ 8వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి రాజా కృష్ణమూర్తి వరుసగా ఐదోసారి గెలుపొందారు. వాషింగ్టన్ లోని 7వ కాంగ్రెషనల్ డిస్ట్రిక్ట్ నుంచి ప్రమీల గెలుపొందారు.


RADHEY
GROUP
BUILT ON TRUST
Make Your Big Move
WITH THE PIONEERS OF BACKYARD VILLAS &
KID-VENTURE HOMES IN HYDERABAD.
NRI FRIENDLY INVESTMENT OPTIONS
EXCITING COMMUNITIES
IN THRIVING LOCATION
VELIMELA, KOLLUR
2, 3 & 3.5 BHK LUXURY APARTMENTS
With 1,50,000 Sq.Ft Stilt - Amenities
10 Acres
7 Towers
1419 Units
1325 to 2610 Sft
9100 76 76 76
Rera No: P01100006237
www.radheyconstructions.com/skye
RADHEY skye
RAAGA
4 & 5 BHK SIGNATURE VILLAS
With 50,000 Sft Luxurious Clubhouse
28 Acres
292 Villas
220-800 Sqyds
3756 to 6500 Sft
9100 52 52 52
Rera No: P01100006135
www.radheyconstructions.com/raaga
www.radheyconstructions.com

# అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ...ఆకట్టుకున్న లోకేష్ ప్రసంగం



విశ్వవిఖ్యాత నటసార్వభౌమ పద్మశ్రీ అన్న నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహావిష్కరణ నెవర్ బిఫోర్ ఎవర్ ఆఫ్టర్ అనేలా, వీక్ డేస్ ఆఫీసుల సమయంలో కూడా దాదాపు 2000 మంది అభిమానుల నడుమ అట్లాంటాలో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగింది. ఎన్టీ రామారావు విగ్రహాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ ఆవిష్కరించి మాట్లాడారు. విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా అభిమానులు హెలికాప్టర్ నుంచి గులాబీ రేకులను వెదజల్లారు. ఈ విగ్రహావిష్కరణ మహోత్సవానికి అమెరికా దేశ నలుమూలల నుంచి ముఖ్యంగా నార్త్ కెరోలీనా, ఫ్లోరిడా, పెన్సిల్వేనియా, న్యూ జెర్సీ, అలబామా, మేరీల్యాండ్, టెక్సస్, కాలిఫోర్నియా రాష్ట్రాల నుండి తెలుగువారు స్వచ్ఛందంగా తరలి రావడం విశేషం. ముందుగా వ్యాఖ్యాతలు సుజాత ఆలోకం ( మరియు వెంకి గద్దె అందరికీ స్వాగతం పలికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అతిథులందరినీ పుష్పగుచ్ఛాలతో వేదిక మీదకు ఆహ్వానించి ఆసీనులుగావించారు. అనంతరం అతిథులు, ఎన్టీఆర్ ట్రస్ట్ అట్లాంటా నాయకులు కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు.

అనంతరం లోకేష్ మాట్లాడుతూ.. రెడ్ బుక్ గురించి ప్రస్తావించారు. రెడ్ బుక్‌లో ఒక చాప్టర్ ఓపెన్ అయిందని, రెండో చాప్టర్ కూడా ఓపెన్ అయిందని, మూడో చాప్టర్ ఓపెన్ అవ్వాలంటే వేనిగండ్ల రాము, యార్లగడ్డ వెంకట్రావు చాలా కష్టపడాలని అన్నారు. మనం తగ్గేదే లేదని.. ఎవరైతే చట్టాన్ని ఉల్లంఘించారో వారికి కచ్చితంగా సినిమా చూపిస్తామని, గన్నవరం సభలో తాను కొన్ని హామీలు ఇచ్చానని.. అవి గుర్తున్నాయని, ఎలాంటి సందేహం అవసరం లేదని.. త్వరలోనే మూడో చాప్టర్ కూడా తెరుస్తానని మంత్రి లోకేష్ అన్నారు. ఆ ప్రభుత్వంలో తాను కూడా ఒక బాధితుడునేనని, యవగళం పాదయాత్రలో తనను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని, స్టూల్ ఎక్కి మాట్లాడితే అది తీసుకుని వెళ్ళిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. తనకు అండగా నిలిచింది టిడిపి కార్యకర్తలని.. ఆ రోజే తాను రెడ్ బుక్ గురించి చెప్పానని... కానీ అప్పుడు సైకోకు ఎక్కలేదన్నారు. ఇప్పుడు భయపడుతు...గుడ్ బుక్ తీసుకువస్తానని... నోట్ బుక్‌లో ఏమి రాయాలో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల కోసం అమెరికాలో ఎంతో మందిని కలిసానని.. కానీ ఈ సభ తనకు సూపర్ కిక్ ఇచ్చిందని లోకేష్ అన్నారు. భారతదేశానికి సంక్షేమం అంటే ఏమిటో చూపించిన వ్యక్తి ఎన్టీఆర్ అని, ప్రపంచంలో తెలుగువారు తలెత్తుకుని తిరిగే పరిస్థితి తీసుకొచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లడంలో తాము ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. మిమ్మల్ని అందరూ ఎన్నారైలు అంటారు కానీ నేను మిమ్మల్ని ఎమ్మారైలని పిలుస్తానన్నారు. ఎమ్మారై అంటే మోస్ట్ రిలయబుల్ ఇండియన్ అని చెప్పారు. మీరు ఉపాధి అవకాశాల కోసం రెండు సూట్ కేసులు సర్దుకుని అమెరికా వచ్చారు.. కానీ మీ ఆలోచన అంతా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేయాలన్న తలంపేనని.. భారతదేశంలో ఉన్న తెలుగుదేశం కార్యకర్తలు ఇక్కడ ఉన్న ఎన్నారైలు అందరూ కలిసి సైకోని ఇంటికి పంపించామన్నారు.

తెలుగువారు ప్రపంచాన్ని శాసించేస్థాయికి ఎదగాలన్నది బాబుగారి ఆశయం. ఎపిఎన్ఆర్ టి ద్వారా ఆదాయాన్ని పెంచేందుకు స్కిల్ శిక్షణ ఇస్తాం. ప్రతి తెలుగువాడు ఎంటర్ ప్రెన్యూర్ కావాలి.. అమెరికా ఎక్కువ తలసరి ఆదాయం తెలుగువారిదే. ఎన్ఆర్ఐలు ఎపిలో పెట్టుబడి పెట్టండి, మీకు అండగా నిలచే బాధ్యత నాది. రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపేందుకు సంస్కరణలు తేవాల్సి ఉంది. అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా ముందుకు తీసుకెళ్తాం. ఇచ్చిన మాట ప్రకారం యువతకు ఉద్యోగాలిస్తేనే మనం మళ్లీ ప్రజాక్షేత్రంలో నిలబడతాం. ఇందుకు ఎన్ఆర్ఐలు తమ వంతు సహకారం అందించాలి.

గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. అట్లాంటా నుంచి తాను అభివృద్ధి చెందానని.. గుడివాడకు ఎంత కొంత చేయదలుచుకున్నానని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. తెలుగు ప్రజల్లో ఎన్టీఆర్ అంత ఖ్యాతి గడించిన వ్యక్తి మరొకరు లేరన్నారు. గత ఐదేళ్ల నుంచి తెలుగు ప్రజలు పడ్డ బాధ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆ బాధ తీరిపోయిందన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం లోకేష్ అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో ఇంజనీరింగ్ కాలేజీలో డొనేషన్ సిస్టం ఎత్తేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కొనియాడారు. అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను ఎమ్మెల్యే గా గెలిచానన్నారు. గడిచిన ఐదేళ్లలో రాష్ట్రాన్ని దౌర్భాగ్యస్థితికి తీసుకొచ్చారని విమర్శించారు. ప్రవాసాంధ్రులుగా మీ నియోజకవర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కోరారు.

గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ, ఎన్టీఆర్ చేసిన పనులు చేయాలంటే ఎవరికైనా గట్స్ ఉండాలిని, ఎన్నో విప్లవాత్మకమైన మార్పులను రాజకీయాల్లో తీసుకొచ్చారని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం ఇప్పటికి అమలు చేస్తున్నామని, ఆ పథకాన్ని తీసే సాహసం ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేదన్నారు. పంచారామ క్షేత్రాలు ఎలా ఉంటాయో.. అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని కదిలించలేరని అన్నారు. ఆస్తిలో మహిళలకు సమాన హక్కు ఎన్టీఆర్ కల్పించారని.. కానీ మాజీ ముఖ్యమంత్రి జగన్ మాత్రం పాటించడం లేదని.. అది ఆయన విజ్ఞాతకు వదిలేశామని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు వ్యాఖ్యానించారు.

నగిరి ఎమ్మెల్యే భాను ప్రకాష్ మాట్లాడుతూ, అట్లాంటా చూస్తుంటే ఆంధ్రప్రదేశ్‌ని చూస్తున్నట్టుందని, ఎన్టీఆర్ గురించి ఎంత చెప్పినా తక్కువేనని భాను ప్రకాష్ అన్నారు. ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడే తెలుగువారి సత్తా ప్రపంచం మొత్తం తెలిసిందన్నారు.

జయరాం కోమటి మాట్లాడుతూ.. అమెరికాలో సైతం ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాలు జరుపుకున్న ఘనత మన తెలుగువారిదని, ప్రభుత్వానికి ఎప్పుడు ఎన్నారైలు అండగా ఉంటారని, చంద్రబాబు, లోకేష్‌ల సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ ముందుకు దూసుకు వెళుతుందని కోమటి జయరాం వ్యాఖ్యానించారు.



## సిడ్నీలో ఏపీ సభాపతి అయ్యన్న పాత్రుడికి .. ఘన స్వాగతం

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లారు. న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్ ఆతిథ్యంగా ఏర్పాటు చేసిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్‌లో భాగంగా వెళ్లిన ఆయ్యన్నపాత్రుడుకి సిడ్నీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. తెలుగు ప్రజలకు ఆయనకు స్వాగతం పలికారు. నవంబర్ 3 నుంచి 8 వరకు ఈ కాన్ఫరెన్స్ జరగనుంది. ఈ పర్యటనలో స్పీకర్‌తో పాటు ఆయన కుమారుడు చింతకాయల రాజేశ్, రాష్ట్ర అసెంబ్లీ కార్యదర్శి ప్రసన్న కుమార్ సూర్యదేవర ఉన్నారు.

# లోకేశ్ అమెరికా పర్యటన విజయవంతం...

అమెరికాలో ఏపీ మంత్రి నారా లోకేశ్ పెట్టుబడుల యాత్ర ఇటీవల విజయవంతంగా ముగిసింది. తన పర్యటనలో 100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు. పరిశ్రమల ప్రతినిధుల్లో రాష్ట్రంలో పెట్టుబడులపై నమ్మకం కలిగించారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలతో పాటు సీఎం చంద్రబాబు విజన్‌ను ఆయన ఆవిష్కరించారు. ఐదేళ్ల విధ్వంసక పాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఏపీని పునరుద్ధరించడమే లక్ష్యంగా లోకేశ్ పర్యటన సాగింది. ఆయన ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి. ఈ భేటీల ఫలితంగా జనవరిలో దావోస్‌లో జరిగే పెట్టుబడుల సదస్సులో పెద్దఎత్తున ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని లోకేశ్ తెలిపారు. చివరి రోజున న్యూయార్క్‌లోని విట్ బై హోటల్‌లో పారిశ్రామి వేత్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. బ్లూప్రింట్‌తో వచ్చే పరిశ్రమలకు ఎటువంటి జాప్యం లేకుండా వెనువెంటనే అనుమతులు ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు చురుగ్గా పనిచేస్తోందని తెలిపారు. పెట్టుబడులకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఏపీని ఒకసారి సందర్శించాల్సిందిగా అమెరికా పారిశ్రామికవేత్తలకు లోకేశ్ విజ్ఞప్తి చేశారు.



**పెప్సీకో మాజీ చైర్మన్ ఇంద్రా నూయితో నారా లోకేష్ భేటి**

పెప్సికో మాజీ చైర్మన్ , సి ఈ ఓ ఇంద్రా నూయితో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ లాస్ వెగాస్ లో ఐటి సర్వ్ సినర్జీ సమ్మిట్ ప్రాంగణంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ విధానాలు అమలుచేస్తూ వేగవంతమైన అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ ముందుకు సాగుతోంది. టెక్నాలజీ, తయారీరంగంలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి ఎపి ప్రభుత్వం చేపడుతున్న నిర్మాణాత్మక కృషిలో భాగస్వాములు కండి. స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించేందుకు మేం చేస్తున్న ప్రయత్నాలకు మద్దతునివ్వండి. పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు, హరిత కార్యక్రమాలు, పర్యావరణ హిత పారిశ్రామిక విధానాలు అమలుచేస్తున్న ఆంధ్రప్రదేశ్ నిబద్ధతను పారిశ్రామిక సమాజానికి చాటిచెప్పండి. విద్య, సాంకేతిక ఆధారిత నైపుణ్యాల అభివృద్ధి ద్వారా యువతకు సాధికారత కల్పించే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు సాగుతోంది. యువ నిపుణులు వారి కెరీర్‌లో విజయం సాధించడానికి అవసరమైన మెంటరింగ్ ప్రోగ్రామ్‌లను రూపొందించండి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక పర్యావరణ వ్యవస్థ, మౌలిక సదుపాయాలు, పరిశ్రమల స్థాపనకు గల అవకాశాలను ప్రత్యక్షంగా చూడడానికి మా రాష్ట్రాన్నిసందర్శించండి. ఎపిలో పెట్టుబడులను ప్రోత్సహించడం, బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ రూపకల్పనలో మీ మద్దతు కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు.

లోకేష్ ప్రతిపాదనలపై ఇంద్రానూయి సానుకూలంగా స్పందిస్తూ ఎపిలో పెట్టుబడుల రాబడికి తమవంతు సహకారం అందిస్తానని అన్నారు.

**డేటా సెంటర్ ఏర్పాటు చేయండి...**



ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ రెండో రోజు అమెరికా పర్యటన కొనసాగుతోంది. శాన్ ఫ్రాన్సిస్కోలోని ప్రఖ్యాత డేటా సేవల సంస్థ ఈక్వెనెక్స్ డేటా సెంటర్ గ్లోబల్ ఎండీ కౌషిక్ జోషి, సీనియర్ స్ట్రాటజిక్









సేల్స్ ఇంజినీర్ రాబర్ట్ ఎలెన్‌లతో లోకేశ్ భేటీ అయ్యారు. తమ కంపెనీ అందిస్తున్న డేటా సేవలు, కార్యకలాపాలను సంస్థ ప్రతినిధులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా మంత్రికి వివరించారు. తమ సంస్థ ప్రపంచవ్యాప్తంగా 260కి పైగా ఇంటర్నేషనల్ బిజినెస్ ఎక్స్చేంజి డేటాసెంటర్ల నెట్ వర్క్ కలిగి ఉందని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ ఏర్పాటుకు గల అనుకూలతలను మంత్రి లోకేశ్ వారికి వివరించారు. ఏపీ ప్రభుత్వం ప్రకటించిన ఎలక్ట్రానిక్స్ పాలసీలో పవర్ సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ మినహాయింపు వంటి రాయితీలతో పాటు మెరుగైన ప్రోత్సాహకాలను కూడా సీఎం చంద్రబాబు ప్రకటించారని చెప్పారు. భారత్‌లో పెట్టుబడులకు అత్యంత అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఆంధ్రప్రదేశ్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈక్వెనెక్స్ ముందుకు వస్తే తాము అన్నివిధాలా సహకారాలు అందిస్తామన్నారు.

**సేల్స్‌ఫోర్స్ కంపెనీతో...**

అమెరికా పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ అక్కడ వివిధ కంపెనీల ప్రతినిధులతో వరుసగా భేటీ



అవుతున్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని ఆహ్వానిస్తున్నారు. తాజాగా లాస్ వెగాస్‌లోని సినర్జీ సమ్మిట్ ప్రాంగణంలో మేక్లారా షిఫ్ట్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో స్మార్ట్

నమస్తే NRI .నెట్

The Global Digital Telugu News Paper for NRI's

గవర్నెన్స్, ఏఐ డ్రివెన్ ఎకానమీపై మేం దృష్టిసారించాం.. ఏఐ స్కిల్లింగ్ కార్యక్రమాలు ప్రారంభించేందుకు సహకారం అందించాలని కోరారు. రాష్ట్రంలో ఏఐ ఆధారిత పరిశ్రమల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి శ్రామిక శక్తిని సిద్ధం చేయాలి.. సేల్స్‌ఫోర్స్ ఏఐ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్‌లు, ప్రయోగాత్మక శిక్షణను అందించడానికి విద్యాసంస్థలతో భాగస్వాములు కావాలి..ఏపీ టెక్ స్టార్టప్ ఎకోసిస్టమ్ అభివృద్ధి చేసేందుకు స్థానిక స్టార్టప్‌లకు ఏఐ టూల్స్, మెంటార్‌షిప్‌ను అందించాలని కోరారు. టెక్ స్టార్టప్‌లలో నవీన ఆవిష్కరణల కోసం మీ వ్యవస్థాపక స్ఫూర్తి ఆంధ్రప్రదేశ్ ఆశయాలకు అనుగుణంగా ఉందని తెలిపారు.

ఐన్‌స్టీన్ ఏఐని రాష్ట్రంలో పరిచయం చేయండి ప్రభుత్వ సేవల్లో కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ (సీఆర్ఎం)ను మెరుగుపరచ డానికి సేల్స్‌ఫోర్స్ యొక్క ఐన్‌స్టీన్ ఏఐని రాష్ట్రంలో పరిచయం చేయండి. ఏఐ %-% పవర్డ్ ఆటోమేషన్, అనలిటిక్స్ ద్వారా



పాలనారంగంలో సామర్థ్యాన్ని మెరుగు పర్చేం దుకు సహకారం అందించండి. ఈ-గవర్నెన్స్, ఏఐ-డ్రివెన్ సొల్యూషన్స్‌ను అమలు చేయడం, సర్వీస్ డెలివరీ మెకానిజంను మెరుగుపరచడం, ప్రిడిక్టివ్ అనలి టిక్స్, ఆటోమేటెడ్ ప్రాసెస్‌ల ద్వారా పబ్లిక్ ఎంగేజ్‌మెంట్‌ను అమలు చేయడానికి సేల్స్‌ఫోర్స్ సహకారం కోరుతున్నాం. పరిపాలనలో ఏఐ, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మే షన్ కోసం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయండి. ఏపీలో అమలయ్యే స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల్లో ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ సేఫ్టీ, అర్బన్ ప్లానింగ్ వంటి రంగాల్లో భాగస్వామ్యం వహించే అవకాశాలను పరిశీలించాల్సిందిగా కోరారు.

**సత్య నాదెళ్లతో ...**

ప్రపంచ సాఫ్ట్‌వేర్ దిగ్గజం, మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్లతో అమెరికాలోని రెడ్‌మండ్‌లో ఉన్న సంస్థ ప్రధాన కార్యాలయంలో ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్‌లో పనిచేసే తెలుగు ఉద్యోగులు లోకేష్‌తో ఫోటోలు



దిగారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సత్య నాదెళ్ల తన అపారమైన మేధస్సుతో అంచెలంచెలుగా ఎదిగి మైక్రోసాఫ్ట్ సీఈఓ స్థాయికి చేరుకున్నారు. సత్య నాదెళ్ల తండ్రి బీఎన్ యుగంధర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐఎఎస్ అధికారిగా గ్రామీణ ప్రాంత ప్రజల జీవన స్థితిగతులను మార్చేందుకు విశేషంగా కృషిచేశారు. కృత్రిమ మేధ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్‌లో లోతైన ఆసక్తి కలిగిన సత్య నాదెళ్ల 2014 నుంచి మైక్రోసాఫ్ట్ సీఈఓగా ఆ సంస్థ పురోభివృద్ధికి కృషిచేస్తున్నారు. లోకేష్‌తో భేటీ సందర్భంగా సత్య నాదెళ్ల మాట్లాడుతూ%ా% మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్‌గా ఉందని చెప్పారు. అక్టోబర్ 2024 నాటికి మైక్రోసాఫ్ట్ 3.1 ట్రిలియన్ల డాలర్ల మార్కెట్ క్యాప్ కలిగి ప్రపంచంలోని అత్యంత విలువైన కంపెనీల్లో ఒకటిగా ఉందన్నారు. 2023 ఆర్థిక సంవత్సరంలో మైక్రోసాఫ్ట్ దాని క్లౌడ్ సేవలు, ఏఐ - డ్రివెన్ సొల్యూషన్ రంగంలో బలమైన వృద్ధితో 211.9 బిలియన్ల డాలర్ల ఆదాయాన్ని ఆర్జించిందని తెలిపారు.

మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ విజనరీ లీడర్ చంద్రబాబు నేతృత్వంలో హైదరాబాద్ నగరం ఐటి హబ్‌గా రూపుదిద్దుకున్న విషయం మీకు తెలుసునన్నారు. ప్రస్తుతం 4వ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు ఏపీని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఐటీ హబ్‌లు, ఇన్నోవేషన్ పార్కులను నిర్మిస్తున్నాం. ఈ హబ్‌లను ప్రపంచ స్థాయి సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో మైక్రోసాఫ్ట్ సహకారం అవసరం. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా సెంటర్‌ల ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ ప్రపంచస్థాయి సంస్థలకు ప్రాంతీయ కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయి. అటువంటి పెట్టుబడులకు అనుకూలమైన విధానాలు, అవసరమైన భూమి మావద్ద అందుబాటులో ఉన్నాయి. క్లౌడ్ సేవల్లో మైక్రోసాఫ్ట్ నాయకత్వంతో కలిసి మేము అత్యాధునిక సాంకేతిక పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని భావిస్తున్నామని మంత్రి లోకేష్ చెప్పారు.

**యాపిల్ విస్తరణకు ఏపీ అనువైన ప్రదేశం!**

ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా పేరొందిన యాపిల్ సంస్థ కేంద్ర కార్యాలయాన్ని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి లోకేష్ శాన్‌ఫ్రాన్సిస్కోలోని యాపిల్ సంస్థ ప్రధాన కార్యాలయంలో సంస్థ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా బాలసుబ్రహ్మణ్యంతో అయ్యారు. విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు నేతృత్వంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా మంత్రి లోకేష్ కోరారు. ఈ సందర్భంగా యాపిల్ సంస్థ ఉ త్పత్తులు, ఎలక్ట్రానిక్ పరికరాల రంగంలో జగజ్జేతగా నిలిచిన తీరును ప్రియా బాలసుబ్రహ్మణ్యం వివరించారు. యాపిల్ సంస్థ ప్రపంచవ్యాప్తంగా అత్యంత విశ్వసనీయమైనదిగా



పేరొందిన ఐఫోన్, మ్యాక్, వాచ్‌లు, క్లౌడ్ సేవలు, యాప్ స్టోర్, ఆపిల్ మ్యూజిక్ లను కలిగి ఉంది. ప్రస్తుతం 3.57 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ క్యాపిటలైజేషన్‌తో ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. గత ఏడాది 383.29 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొంది నమ్మకానికి, నాణ్యతకు మారుపేరుగా నిలుస్తోందని తెలిపారు.

అంతర్జాతీయ పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గణనీయ-ంమైన మద్దతును అందిస్తుంది. పన్నుల రాయితీ, ప్రోత్సాహకాలతోపాటు గ్లోబల్ కంపెనీల కార్యకలాపాలను సులభతరం చేయడానికి రూపొందించిన విధానాలు అదనపు ఆకర్షణగా నిలుస్తాయి. యాపిల్ గ్లోబల్ సప్లయ్ చైన్ మేనేజ్‌మెంట్ లో మీకున్న విస్తృత అనుభవం, లాజిస్టిక్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ చేస్తున్న కృషికి చక్కటి సమన్వయం ఉంటుంది. వినూత్న సప్లయ్ చైన్ పరిష్కారాలపై దృష్టి పెట్టేందుకు ఏపీ వ్యూహాత్మకమైన ప్రాంతం. మా ప్రభుత్వ ప్రో-బిజినెస్ చర్యలు యాపిల్ వంటి ప్రపంచస్థాయి సంస్థలకు ప్రయోజనకరంగా ఉంటాయని మంత్రి లోకేష్ తెలిపారు.





# 24వ తానా మహాసభలు...ఫండ్ రైజింగ్ ఈవెంట్ సక్సెస్



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) డెట్రాయిట్‌లో 2025 జులై 3 నుండి 5వ తేదీ వరకు నిర్వహించనున్న 24వ తానా ద్వైవార్షిక మహాసభల నిధుల సేకరణ, సన్నాహక సమావేశంలో భాగంగా డెట్రాయిట్ లోని సెంట్ తోమా చర్చ్ లో అక్టోబర్ 19వ తేదీన నిర్వహించిన కిక్ ఆఫ్, ఫండ్ రైజింగ్ ఈవెంట్ విజయవంతమైంది. ఈ సందర్భంగా దోనర్ల నుంచి 3 మిలియన్ డాలర్ల మేరకు నిధుల హామీ లభించింది.

24వ తానా మహాసభల కన్వీనర్ ఉదయ్ కుమార్ చాపలమడుగు, కాన్ఫరెన్స్ చైర్మన్ గంగాధర్ నాదెళ్ళ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ చాపలమడుగు మాట్లాడుతూ, ఈ మహాసభలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళికలతోపాటు, మన సంప్రదాయాన్ని తెలియజేసేలా కార్యక్రమాల రూపకల్పనకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభల వెన్యూ అందరికీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశ్యంతో డిట్రాయిట్ సబర్బన్ నోవీలో ఉన్న సబర్బన్ కలెక్షన్ షోప్లేస్ ను ఎంపిక చేసినట్లు వివరించారు. గతంలో వివిధ మహాసభలను నిర్వహించిన అనుభవంతో ఈ మహాసభలను కూడా తాము విజయవంతంగా నిర్వహిస్తామని ఉదయ్ కుమార్ చాపలమడుగు, గంగాధర్ నాదెళ్ళ తెలిపారు.

డిట్రాయిట్ సబర్బన్‌లోని నోవైలో ఉన్న తెలుగు కమ్యూనిటీ, డిటిఎ నాయకులు ఇందులో భాగస్వాములవుతున్నారని అందరి సహకారంతో ఈ మహాసభలను విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ కిక్ ఆఫ్ ఈవెంట్ కు వివిధ ప్రాంతాల్లో ఉన్న తానా నాయకులంతా హాజరై తమవంతు తోడ్పాటును అందించేందుకు హామి ఇచ్చారు. తమవంతుగా పలువురు ఈ కార్యక్రమంలో విరాళాలను ప్రకటించారు.

ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఉదయ్ కుమార్ చాపలమడుగుతో పాటు కాన్ఫరెన్స్ చైర్మన్ నాదెళ్ల గంగాధర్, కో కో ఆర్డినేటర్ శ్రీనివాస్ కోనేరు, డైరెక్టర్ సునీల్ పాంట్ర, సెక్రటరీ కిరణ్ దుగ్గిరాల, ట్రెజరర్ జోగేశ్వరరావు పెద్దిబోయిన, తానా నార్త్ రీజినల్ రిప్రజెంటేటివ్ నీలిమ మన్నెతోపాటు ఎగ్జిక్యూటివ్ కమిటీ నుంచి ప్రెసిడెంట్ ఎలక్ట్ నరేన్ కొడాలి, కార్యదర్శి రాజా కసుకుర్తి, ట్రెజరర్ భరత్ మద్దినేనితోపాటు ఇతర సభ్యులు, బోర్డ్ నుంచి చైర్మన్ డా. నాగేంద్ర శ్రీనివాస్ కొడాలి, సెక్రటరీ లక్ష్మీ దేవినేని, ట్రెజరర్ జనార్ధన్ నిమ్మలపూడి, రవి పొట్లూరి, లావు శ్రీనివాస్ తదితర బోర్డ్ డైరెక్టర్లు, ఫౌండేషన్ నుంచి ట్రెజరర్ వినయ్ మద్దినేనితోపాటు ఇతర సభ్యులు, అలాగే వివిధ చోట్ల ఉన్న తానా నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



డిట్రాయిట్ నుంచి తానాకు సేవలందించిన 30 మంది సభ్యులను ఈ కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. ఈ ఫండ్ రైజింగ్ కార్యక్రమానికి 500 మందికిపైగా హాజరయ్యారు. ఇటీవలే మరణించిన తానా నాయకులు చలసాని మల్లిఖార్జున రావు, కొడాలి చక్రధర్ రావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, వారి సేవలను కొనియాడారు.

---

# ఫిలడెల్ఫియాలో తానా సాంస్కృతిక పోటీలు




తానా మిడ్ అట్లాంటిక్ బృందం అక్టోబర్ 26న ఫిలడెల్ఫియాలో సాంస్కృతిక పోటీలను విజయవంతంగా నిర్వహించింది. గానం, నృత్యం విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో 150 మందికి పైగా పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్లాసికల్ మరియు నాన్ క్లాసికల్ విభాగాలలో జరిగిన ఈ పోటీలకు విశేష స్పందన లభించింది. దాదాపు 600 మందికి పైగా హాజరయి పోటీలలో పాల్గొన్నవారిని ప్రోత్సహించారు. మధ్యాహ్నం 12:30 కి ప్రారంభమైన పోటీలు విరామం లేకుండా రాత్రి 10:00వరకు కొనసాగాయి.

ప్రముఖ నటుడు మరియు డాన్సర్ ఇంద్రనీల్ ముఖ్య అతిథిగా విచ్చేసి శివతాండవం మరియు ఎన్‌బికె 50 మెలోడీతో అద్భుతమైన ప్రదర్శనలు ఇచ్చారు. గాయని శ్రావణి చిట్టా అతిథిగా వచ్చి ప్రేక్షకులను అలరించారు. తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి ఇంద్రనీల్ మరియు శ్రావణి చిట్టాలను సత్కరించి వాలంటీర్లు, దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

తానా మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి వెంకట్ సింగు, సతీష్ తుమ్మల, సునీల్ కోగంటిల సహకారంతో సురేష్ యలమంచి, కృష్ణ నందమూరి సాంస్కృతిక పోటీలు విజయవంతంగా నిర్వహించారు. ఫణి కంతేటి, విశ్వనాథ్ కోగంటి, సరోజా పావులూరి, రాజేశ్వరి కంతేటి, రంజిత్ మామిడి, చందు బసుత్కర్, చలం పావులూరి, వెంకట్ గూడూరు, భవిణీ మామిడి, ప్రసాద్ క్రొత్తపల్లి, సునీత వాగ్వల, నాయుడమ్మ యలవర్తి, రవీనా తుమ్మల, నీలిమ వోలేటి, గోపి వాగ్వాల, భవాని క్రొత్తపల్లి, మనీషా మేక, గీత పొన్నగంటి, వ్యోమ్ క్రొత్తపల్లి, కృషిత నందమూరి, ధీరజ్ యలమంచి, మాన్విత యాగంటి తదితరులు ఈ సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో కృషి చేశారు.



# ఘనంగా డిటిఎ దీపావళి వేడుకలు

డెట్రాయిట్ తెలుగు అసోసియేషన్ (డిటిఎ) ఆధ్వర్యంలో నవంబర్ 2వ తేదీన కాంటన్ హిందూ టెంపుల్ లో జరిగిన దీపావళి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. 700మందికిపైగా అతిథులు, ఆహ్వానితులు ఈ వేడుకలకు తరలివచ్చారు. మన ఉజ్వల సంస్కృతి మరియు ఐక్యతను ప్రతిబింబించేలా ఈ వేడుకలు సాగాయని డిటిఎ ప్రెసిడెంట్ కిరణ్ దుగ్గిరాల తెలిపారు ఉదయం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో 250కి పైగా పిల్లలు తమ ప్రతిభను ప్రదర్శించి ఆకట్టుకున్నారు.

సాయంత్రం, రఘు కుంచే మరియు అంజనా సోమ్యా ల్కెవ్ మ్యూజిక్ ప్రదర్శనతో వచ్చినవారంతా పరవశించిపోయారు. చక్రవాకం ఫేమ్ ఇంద్ర నీల్ ప్రత్యేక ఫ్రైమ్ ట్కెమ్ షో కూడా అందరిలోనూ ఉత్సాహాన్ని, ఆనందాన్ని కలిగించింది. 30 ఏళ్లకు పైగా డిటిఎలో కీలకంగా ఉన్న వెంకట్ ఏక్క గారికి ప్రతిష్టాత్మకమైన వడ్లమూడి వెంకట రత్నం అవార్డును ప్రదానం చేశారు. సన్నీ రెడ్డి గారికి డిటిఎ కమ్యూనిటీ లీడర్ షిప్ అవార్డును, జ్ఞానేశ్వర గుబ్బల గారికి డిటిఎ అవుట్‌స్టాండిరగ్ కమ్యూనిటీ సర్వీస్ అవార్డును కూడా ప్రదానం చేశారు. ఈ వేడుకలకు మేరిలాండ్ లెఫ్టినెంట్ గవర్నర్ అరుణ కాట్రగడ్డ మిల్లర్ హాజరై, ప్రవాసులు భవిష్యత్ నిర్మాణంలో ఎలా కీలకంగా వ్యవహరించగలరో వివరిస్తూ స్ఫూర్తిదాయకమైన ప్రసంగం చేశారు.డిటిఎ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు సుబ్రతా గడ్డం, రాజా తొట్టెంపూడి, కుసుమ కళ్యాణి అక్కిరెడ్డి, అర్చన చవళ్ల, మంజీరా పాలడుగు, ప్రణీత్ వెళ్లొరె, స్వప్న ఎల్లెందుల, తేజ్ కైలాష్, సంజీవ్ పెడ్డి తదితరులు ఈ వేడుకల విజయవంతానికి కృషి చేశారు. సలహా కమిటీ సభ్యులు జో పెద్దిబోయిన, నీలిమా మన్నె, సుధీర్ బాచు మార్గదర్శకత్వం చేయడంతోపాటు, మద్దతు అందించినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలను ప్రెసిడెంట్ కిరణ్ దుగ్గిరాల తెలియజేశారు.

# నెబ్రాస్కా గవర్నర్ నిలయం నందు దీపావళి సంబరాలు



నెబ్రాస్కా రాష్ట్ర చరిత్రలో గవర్నర్ (Jim Pillen & Suzanne Pillen) యొక్క ప్రాంగణం లో దీపావళి వేడుకకు నాంది పలికిన రోజు ఈ రోజు. ఈ దీపావళి వేడుకకు హాజరైన నెబ్రాస్కా రాష్ట్ర భారతీయ ప్రముఖులు డాక్టర్ ఫణి తేజ్ ఆదిదం, సుందర్ చొక్కర (నెబ్రాస్కా హిందూ దేవాలయం అధ్యక్షుడు), కొల్లి ప్రసాద్, నవీన్ కంటెం, మల్లికా మద్దూరి జయంతి, దిలీప్ దోనేపూడి, తాతారావు కోసూరి, రాజా కోమటిరెడ్డి, అరుణ్ పాండిచ్చేరి, వందనా సింగ్, ముకుంద్ క్యాప్టీ, సుధా శివమణి, ప్రశాంత్ పనిక్కస్సేరిల్, కీర్తి రంజిత్, తపన్ దాస్, శైలేష్ ఖోస్, ఇషాని అడిదమ్ మరియు శరత్ చంద్ర దొంతరెడ్డి. ఈ నాయకులు తెలుగు, తమిళం, బెంగాలీ, మరాఠీ, కన్నడ, మలయాళం మరియు హిందీ కమ్యూనిటీలను కలిగి ఉన్న విభిన్న ప్రాంతీయ మరియు భాషా సంస్థలకు ప్రాతినిధ్యం వహించారు.

గవర్నర్ రెసిడెన్స్ డైరెక్టర్ డయాన్ రెగ్నెర్‌తో కలిసి మాన్షన్‌ని గైడెడ్ టూర్ అందించిన ప్రథమ మహిళ సుజానే పిల్లెన్ (Suzanne Pillen) నుండి ఈ వేడుక ప్రారంభమైంది. పర్యటన సందర్భంగా, వారు ప్రదర్శనలో ఉన్న వివిధ కళాఖండాల చారిత్రక మరియు సాంస్కృతిక ప్రాముఖ్యతపై అంతర్దృష్టులను పంచుకున్నారు, హాజరైన వారికి గవర్నర్ నివాసంలో సంరక్షించబడిన గొప్ప వారసత్వం గురించి ఒక సంగ్రహావలోకనం అందించారు. బేస్‌మెంట్ హాల్‌లో, ప్రథమ మహిళతో కలిసి దీపావళి వేడుకలను గవర్నర్ లాంఛనంగా ప్రారంభించారు. వారందరూ కలసి దీపం వెలిగించి ఉత్సవాలకు నాంది పలికారు. దీనిని అనుసరించి, డాక్టర్ ఫణి తేజ్ ఆదిదమ్ హిందూ ప్రార్థనకు నాయకత్వం వహించి, దాని ప్రాముఖ్యతను వివరిస్తూ, దానిని గవర్నర్ హృదయపూర్వక ప్రశంసలతో స్వీకరించారు.యూనివర్శిటీ ఆఫ్ నెబ్రాస్కా ఒమాహా విద్యార్థి నాయకురాలు ఇషాని అడిడమ్, సంఘం తరపున దీపావళి ప్రాముఖ్యతను తెలియజేస్తూ ప్రసంగించారు. మల్లికా మద్దూరి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించి పండుగను పురస్కరించుకుని గవర్నర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గవర్నర్ తన వ్యాఖ్యలలో, అమెరికన్ మరియు హిందూ సంప్రదాయాలలో ప్రతిధ్వనించే చేరిక మరియు వైవిధ్యం యొక్క భాగస్వామ్య విలువలను హైలైట్ చేశారు. గవర్నర్ మాన్షన్‌లో ప్రతిభావంతులైన చెఫ్‌లు తయారుచేసిన ఫోటో సెషన్ మరియు రుచికరమైన దీపావళి విందుతో వేడుక ముగిసింది. గవర్నర్ తన ప్రసంగాన్ని అనుసరించి బయలుదేరినప్పుడు, ప్రథమ మహిళ సంఘంతో కలిసి దీపావళి విందు చేసి, హాజరైన వారికి వ్యక్తిగతంగా వీడ్కోలు పలికారు

# బే ఏరియాలో అంగరంగ వైభవంగా దసరా, దీపావళి ధమాకా వేడుకలు



అసోసియేషన్ ఆఫ్ ఇండో అమెరికన్స్ (ఏఐఏ) ఆధ్వర్యంలో బే ఏరియాలో దసరా, దీపావళి ధమాకా కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఏఐఏ, బాలీ 92.3 సంయుక్తంగా కాలిఫోర్నియాలోని ప్లెసెంటన్‌లో ఉన్న అలమెడా కౌంటీ ఫెయిర్ గ్రౌండ్ లో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని ప్రతి ఏటా ఈ ఫ్లాగ్ షిప్ ఈవెంట్‌ను అట్టహాసంగా నిర్వహించడం ఆనవాయి తీ. ఉత్తర అమెరికాలోని 45కు పైగా భారతీయ సంస్థలు ఈ ప్రత్యేకమైన, అతి పెద్ద గ్రాండ్ దివాళీ ఈవెంట్ నిర్వహణకు మద్దతుగా నిలిచాయి. ఉల్లాసంగా, ఉత్సాహంగా, వినోదాత్మకంగా, మనోహరంగా, దృశ్యపరంగా అద్భుతంగా ఉన్న ఈ ఈవెంట్ ఆహూతులను ఆకట్టుకుంది. ఈ ఈవెంట్‌కు దాదాపు 20 వేల మందికి పైగా ఎన్నారైలు హాజరయ్యారు. 25 అడుగుల ఎత్తైన అయోధ్య రామాలయం నమూనాతో పాటు రావణ దహనం, టపాసులు కాల్చే వేడుకను చూసేందుకు వారంతా తండోపతండాలుగా తరలివచ్చారు. భారతీయ సంస్కృతి సంప్రదాయాలు, భిన్నత్వం లో ఏకత్వం, వైవిధ్యం వంటి వాటిపై ఈ కార్యక్రమాన్ని రూపొందించారు నిర్వాహకులు. ఈ ఈవెంట్ గ్రాండ్ స్పాన్సర్ సంజీవ్ గుప్తా సీపీఏ (బాణాసంచా), డాక్టర్ ప్రకాష్ అద్వానీ (రావన్ దహన్), ఇతర స్పాన్సర్‌లుగా రిలేటర్ నాగరాజ్ అన్నయ్య, లుర్నిగో(ఎడ్యుకేషనల్ పార్ట్‌నర్), ట్రావెల్ పోడ్, జీ5 (ఎక్స్ క్లూజివ్ స్ట్రీమింగ్ పార్ట్ నర్), ఆన్‌షోర్ కరే, కార్డియా (అలివ్‌కోర్ ఇంక్), తాజ్ మహల్ రెస్టారెంట్, ఇన్‌స్టా సర్వీస్, ఆజాద్ ఫైనాన్షియల్స్, ఫ్రెష్ మీట్ ఫ్యాక్టరీ, రియల్ ఎం రినోవేషన్స్, తనిష్క్ యూఎస్ఏ, భాను మాంగోస్ % a% థియస్ జ్యువెలర్స్ %a% దేశీ ఫేవర్స్ మీడియా పార్ట్నర్‌గా నమస్తే ఆంధ్ర వ్యవహరించింది. ఆలమీడా కౌంటీ సూపర్‌వైజర్ డేవిడ్ హౌబెర్ట్ (కో-హోస్ట్), భారత కాన్సుల్ జనరల్ డాక్టర్ శ్రీకర్ రెడ్డి, సిటీ ఆఫ్ ప్లెసెంటన్ మేయర్ కార్లా బ్రౌన్, అసెంబ్లీ సభ్యులు లిజ్ ఓర్టెగా, అలెక్స్ లీ, ఆలమీడా కౌంటీ సూపర్‌వైజర్లు ఎలిసా మార్క్వెజ్, లీనా టామ్, మేయర్ కార్మెన్ మోంటానో (మిల్పిటాస్), అసెంబ్లీ సభ్యులు మియా బోంటా, అలెక్స్ లీ, ఓర్టెగా, లివ్ మోర్ మేయర్ జాన్ మర్చండ్, సిటీ ఆఫ్ ఫెర్మోంట్ మేయర్ లిల్లీ మీయ్, సిటీ ఆఫ్ డబ్లిన్ మేయర్ మైఖేల్ మెక్ కోరిస్టన్, కౌన్సిల్ సభ్యులు రాజ్ సల్వాన్, శ్రీదర్ వెరోస్, కెప్టెన్ రాయ్ గామెజ్ (ప్లెసెంటన్ పోలీస్ డిపార్ట్ మెంట్) తదితరులు అక్కడకు వచ్చిన వారికి దసరా, దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రసంగించారు. కాంగ్రెస్ మ్యాన్ నుంచి డిస్ట్రిక్ట్ స్టాఫ్ అయిన రో ఖన్నా, ఎరిక్ స్వాల్ వెల్, రెబెక్కా బ్యూర్ కహాన్‌లు కూడా ఈ వేడుకకు హాజరయ్యారు.

# టాంపలో ఘనంగా సంబరాల గ్రాండ్ కిక్ ఆఫ్ ఈవెంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ ప్రతి రెండేళ్లకు ఒక్కసారి ఘనంగా నిర్వహించే నాట్స్ అమెరికా తెలుగు సంబరాలకు టాంప లో శంఖారావం పూరించింది. గ్రాండ్ కిక్ ఆఫ్ ఈవెంట్ ఏవీ ద్వారా సంబరాలు ఎలా జరగనున్నాయనేది చాటిచెప్పింది. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా కార్యక్రమాలు, స్థానిక తెలుగు కళాకారులతో నృత్య ప్రదర్శనలు.. మ్యూజిక్ షోలతో టంపాలో తెలుగువారికి గ్రాండ్ కిక్ ఆఫ్ ఈవెంట్ మంచి కిక్ ఇచ్చింది. వచ్చే జులై 4, 5, 6 తేదీల్లో జరగనున్న అమెరికా తెలుగు సంబరాలకు ట్రైలర్‌లా కిక్ ఆఫ్ ఈవెంట్ జరిగింది. దాదాపు 1500 మంది తెలుగువారు ఈ ఈవెంట్‌కు హాజరయ్యారు. టాంప లో జరగనున్న అతి పెద్ద తెలుగు సంబరానికి అమెరికాలో ఉండే ప్రతి కుటుంబం తరలిరావాలని నాట్స్ అమెరికా తెలుగు సంబరాల కన్వీనర్ శ్రీనివాస్ గుత్తికొండ పిలుపు నిచ్చారు. తెలుగువారందరిని కలిపే వేదిక.. తెలుగువారికి సంతోషాలు పంచే వేదిక అమెరికా తెలుగు సంబరాలు అని ఈ అవకాశాన్ని ప్రతి తెలుగు కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని నాట్స్ బోర్డ్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని కోరారు. తెలుగు రాష్ట్రాల నుంచి అతిరథ మహారథులు, సినీ స్టార్లు, సంగీత, సాహిత్య ఉద్దండులు, కళాకారులు పాల్గొనే సంబరాల్లో అమెరికాలో ఉండే తెలుగువారంతా పాల్గొనాలని నాట్స్ ప్రెసిడెంట్ మదన్ పాములపాటి పిలుపునిచ్చారు. టాంప సంబరాల గ్రాండ్ కిక్ ఆఫ్ ఈవెంట్‌కు నాట్స్ జాతీయ నాయకులు కూడా తరలివచ్చారు.

స్థానిక డ్యాన్స్ స్కూల్స్ సబ్రిన (గణేశస్తోత్రం, కౌత్వం) , సరయు, లీలా టాలీవుడ్ లేడీస్ డాన్స్, మాధురి (తిల్లానా), శివం గర్ల్స్, సరయు(తమన్ మెడ్లీ), సబ్రిన(అన్నమయ్య కీర్తన),శివం(మస్తీ) చేసిన డ్యాన్స్ అందరిలో ఉత్సాహం నింపింది. సాకేత్ కొమాండూరి, మనీషా ఈరబత్తిని, శృతి రంజనీలు తమ గాన మాధుర్యంతో చక్కటి తెలుగుపాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. సాహిత్య వింజమూరి తన యాంకరింగ్ తో ఈ ఈవెంట్‌లో మెప్పించారు. ఈ సారి టాంపాలో





జరిగే సంబరాల ప్రత్యేకత ఏమిటీ అనే దానిపై రూపొందించిన ట్రైలర్ ని ముఖ్యఅతిథిగా విచ్చేసిన తమన్ రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ అందరిని ఆకట్టుకుని సంబరాలపై అంచనాలను పెంచింది. చక్కటి తెలుగు ఇంటి భోజనం కూడా గ్రాండ్ కిక్ ఆఫ్ ఈవెంట్‌కు వచ్చిన తెలుగువారి చేత ఆహా అనిపించింది.

అనంతరం, నాట్స్ బోర్డ్ సెక్రటరీ మధు బోడపాటి, నాట్స్ గౌరవ సభ్యులను, గత అధ్యక్షులను, డైరెక్టర్స్ ను వేదికపైకి ఆహ్వానించారు.

టాంప నాట్స్ నాయకులు రాజేశ్ కాండ్రు నాట్స్ చాప్టర్ల నాయకులను, కార్యవర్గ సభ్యులను వేదిక మీదకు ఆహ్వానించారు. అలాగే నాట్స్ అమెరికా తెలుగు సంబరాల్లో పాలుపంచుకునే టాంప స్థానిక తెలుగు సంఘలైన టీఏఎఫ్, మాటా, టీజీఎల్ఎఫ్, టీటీఏ, ఎఫ్ఐఏ, హెచ్‌టీఎఫ్ఎల్, సస్త, ఐటీ సర్వ్ సంస్థల ప్రతినిధులను గ్రాండ్ కిక్ ఆఫ్ ఈవెంట్ వేదికపై పరిచయం చేశారు. గ్రాండ్ కిక్ ఆఫ్ ఈవెంట్‌లో ముఖ్యగా టాంప లో స్థానిక కళాకారుల డ్యాన్స్ అందరినీ ఆకట్టుకుంది. గ్రాండ్ కిక్ ఆఫ్ ఈవెంట్ వేదికపై థమన్‌తో పాటు ఈవెంట్‌కు వచ్చిన ప్రముఖులను నాట్స్ సత్కరించింది. నాట్స్ సభ్యులు, దాతల నుంచి అమెరికా తెలుగు సంబరాలకు 2.5 మిలియన్ డాలర్ల విరాళాలు ఇచ్చేందుకు హామీ లభించింది.

# యూకేలోని కోటా ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు

యూకేలోని కోటా ఆధ్వర్యంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. కోవెంట్రీ, మిడ్‌ల్యాండ్స్ సహా పరిసర ప్రాంతాల్లో ఉన్న తెలుగు కుటుంబాలు ఈ వేడుకలకు హాజరయ్యాయి. జ్యోతి ప్రజ్వలనతో మొదలైన ఈ కార్యక్రమం ఆద్యంత ఆహ్లాదకరమైన వాతావరణంలో సాగింది. ఆటలు, పాటలు, డ్యాన్స్, ఫ్యామిలీ ఫ్యాషన్ షో, లేడీస్ ఫ్యాషన్ షో, రాఫెల్ టికెట్స్, గిఫ్ట్ ఓచర్స్, డీజే, విందు భోజనం, రిటర్న్ గిఫ్ట్ తదితర కార్యక్రమాలతో సందడిగా ఈ వేడుకలను నిర్వహించారు. బిగ్‌బాస్: సీజన్2 థీమ్ ఆద్యంతం ఆకట్టుకుంది. ఈ వేడుకకి విచ్చేసిన వాళ్లందరికీ కార్యక్రమ నిర్వహకులు కుమార్, చంద్ర, విజయ్ కృష్ణ, విజయ్ నందిగామ, భాగ్య, రవీంద్ర, మల్లికార్జున్ రావు, శ్రీధర్, వెంకట్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.







# కువైట్‌లో ఘనంగా దీపావళి వేడుకలు

కువైట్‌లోని భారత రాయబార కార్యాలయం దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించింది. దీనికి కువైట్‌లోని భారతీయ కమ్యూనిటీ నుంచి ప్రముఖులు హాజరయ్యారు. కువైట్‌లోని భారత రాయబారి హెచ్ఈ డాక్టర్ ఆదర్శ్ స్వైకా, వందనా స్వైకా ఆహ్వానితులకు స్వాగతం పలికారు. వేడుకలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దీపావళి చీకటిపై కాంతి, చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం యొక్క ఆధ్యాత్మిక విజయానికి ప్రతీక అని భారత రాయబారి హెచ్ఈ డాక్టర్ ఆదర్శ్ స్వైకా అన్నారు. ఈ వేడుకలో ఆకట్టుకునే నృత్య ప్రదర్శనలు, శ్రావ్యమైన గానంతో సాంప్రదాయ భారతీయ సాంస్కృతిక వ్యక్తీకరణలను ప్రదర్శించారు. రాయబార కార్యాలయం నిర్వహించిన ఈ వేడుక ఆనందకరమైన వాతావరణాన్ని అందించింది. కువైట్‌లోని భారతీయ సమాజం మధ్య సాంస్కృతిక బంధాలను బలోపేతం చేసింది. పటాసులు కాల్చి పసందైన భారతీయ వంటకాలను ఆస్వాదించారు.



# చికాగో ఆంధ్ర సంఘం సాంస్కృతిక దినోత్సవ వేడుకలు

చికాగో ఆంధ్ర సంఘం సాంస్కృతిక దినోత్సవ వేడుకలు నవంబర్ 2వ తేదీన ఓస్వెగొ ఈస్ట్ హైస్కూల్ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు.?సంస్థ అధ్యక్షురాలు శ్వేత కొత్తపల్లి నాయకత్వంలో, చైర్మన్ శ్రీనివాస్ పెదమల్లు గారి ఆధ్వర్యంలో, ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ మతుకుమల్లి గారి పర్యవేక్షణలో జరిగిన ఈ వేడుకలలో 1000కి పైగా పాల్గొని ఆనందించారు. హేమంత్ తలపనేని గారి ఆధ్వర్యంలో పద్మారావు అప్పలనేని, అనురాధ గంపాల, హరచంద్ గంపాల, శ్రీశైలేష్ మద్ది, మురళీ రెడ్డివారి, గిరిరావు కొత్తమాసు మరియు యువజన విభాగ సభ్యులు - లోహిత గంపాల, రితేష్ బొమ్మినేని, చిన్నారి సువిజ్ఞ వీర్ మున్నగు వారు సభ్యత్వ నమోదు, రెజిస్ట్రేషన్ నిర్వహిస్తు విచ్చేసిన వారందరినీ ఆప్యాయంగా స్వాగతించారు. సంస్థ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ధర్మకర్తలు, వ్యవస్థాపకులు దీపప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు భాగాలుగా నిర్వహించిన ఈ కార్యక్రమం తొలి భాగం గురుకృప మ్యూజిక్ స్కూల్ వైదేహి చంద్రశేఖరన్ గారి విద్యార్థులు ఆలపించిన చక్కటి సాంప్రదాయ గీతాల ఆలాపనతో ఆరంభమైంది. ఉత్తేజపరచిన నృత్య రూపకాలు, ఉల్లాసంగా సాగిన నాట్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారులు పెద్దలు కూడా పాల్గొని ప్రేక్షకులను అలరించారు.

కూచిపూడి నృత్య గురువు జానకి ఆనందవల్లి నాయర్ గారి విద్యార్థులు మనోహరంగా ప్రదర్శించిన థిల్లాన ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. టీం 2024 సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, అధ్యక్షులు, ధర్మకర్తలు అద్భుతమైన దీపావళి నృత్య ప్రదర్శన తో ప్రేక్షకులని అలరించారు. అధ్యక్షురాలు శ్వేత కొత్తపల్లి ఈ ఏడాది పొడవునా సంస్థ నిర్వహించిన అన్ని కార్యక్రమాలు విజయవంతమవడానికి ఆర్థిక సహాయాన్ని అందించిన స్పాన్సర్లను ఒక్కొక్కరినీ విడివిడిగా వేదిక పై పరిచయంచేసి జ్ఞాపికలను అందించి కృతజ్ఞతలు తెలిపి సత్కరించారు.

ఈ కార్యక్రమానికి కాన్సలర్ జనరల్ ఆఫ్ ఇండియా (consular general of India), సోమనాథ్ ఘోష్ గారు విశిష్ట అతిథిగా విచ్చేసి అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందం కలిగించిందని తెలుపుతూ వైద్య, ఉద్యోగ, వ్యాపార రంగాలలో ఆంధ్ర ప్రవాసుల సేవలను కొనియాడారు. ఇటువంటి కార్యక్రమాలను జరుపుకోవడం ద్వారా పండుగలని, సాంప్రదాయాలను భావితరాలకు తెలియజేసి, ముందుకు తీసుకెళ్లేందుకు దోహదం చేస్తాయంటూ నిర్వాహకుల ప్రయత్నాన్ని అభినందించారు.

త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో నేపర్విల్ల్ సిటీ కౌన్సిల్ కు పోటీ చేస్తున్న మేఘనా బన్సాల్ ఈ కార్యక్రమానికి విచ్చేసి తెలుగు వారందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరినీ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

పూర్వ అధ్యక్షులు గౌరీశంకర్ అద్దంకి మరియు వారి సతీమణి రాధిక గరిమెళ్ళ గారిని 2023 లో వారు సంస్థ కు అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ సంస్థ అధ్యక్షురాలు శ్వేత కొత్తపల్లి, చైర్మన్ శ్రీనివాస్ పెదమల్లు, ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ మతుకుమల్లి సత్కరించారు.

తన అధ్యక్షతన టీం 2024 సాధించిన విజయాలను వివరించి, 2024 లో సేవలందించిన సంస్థ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లను వారి కుటుంబాలను అధ్యక్షురాలు శ్వేత కొత్తపల్లి వేదిక పైకి ఆహ్వానించి జ్ఞాపికలను అందచేసి కృతజ్ఞతలు తెలియజేసారు. 2025 సంవత్సరానికి అధ్యక్ష బాధ్యతలు చేపడుతున్న శ్రీకృష్ణ మతుకుమల్లి టీం 2025 ను వేదికపై ప్రేక్షకులకు పరిచయం చేసి 2026 సంవత్సరానికి అధ్యక్షురాలిగా తమిశ్ర కొంచాడ ఎంపికను ప్రకటించారు.

సంస్థ యొక్క సేవావిభాగమైన చికాగో ఆంధ్ర ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను, మును ముందు చేపడుతున్న ప్రాజెక్ట్ లను సవితా మునగ మరియు అనురాధ గంపాల వివరించారు.

నరేశ్ చింతమాని ఆధ్వర్యంలో ుచికరంగా తయారుచేసిన "ఆంధ్రా విందు భోజనాన్ని" మురళి రెడ్డివారి, గిరిరావు కొత్తమాసు, శ్రీనివాస్ పద్యాల, సురేష్ ఐనపూడి, బోస్ కొత్తపల్లి, మల్లిక్ గోలి, సతీష్ పసుపులేటి, నరసింహా రెడ్డి ఒగ్గు, సునీల్ ఆకులూరు, రాజు బొజ్జ, కళ్యాణ్ కొండిశెట్టి, సుబ్బు బెస్త, చందు గంపాల, అనురాధ గంపాల, శ్రీకాంత్ ప్రెక్కి, మార్కండేయులు కందుల, రామకృష్ణ దోనూరి, సునీల్ చిట్లూరి, సాయిప్రకాశ్ ఆళ్ళ, నరేంద్ర నూకల, శాంతి చిట్లూరి, వీరబ్రహ్మం ఆదిమూలం, రాఘవ జాట్ల, ఆశ్రిత్ కొత్తపల్లి, శివ జాట్ల, లక్ష్మణ్ రెడ్డిశెట్టి, లక్ష్మణ్ చల్లా, అనిల్ మానేపల్లి, రామారావు కొత్తమాసు, మెహెర్ కటకం, శ్రీను అర్వపల్లి, సురేష్ గ్రంధి, శ్రీశైలేష్ మద్ది, విజయ్ దారా, శ్రీనివాస్ రాచపల్లి మరియు యువజన విభాగ వాలంటీర్లు ఎంతోమంది కొసరికొసరి వడ్డించారు.

అధ్యక్షులు శ్వేత కొత్తపల్లి, చైర్మన్ శ్రీనివాస్ పెదమల్లు, ఉపాధ్యక్షులు శ్రీకృష్ణ మతుకుమల్లి, కోశాధికారి పద్మారావు అప్పలనేని, కార్యదర్శి గిరిరావు కొత్తమాసు వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు.

# ఘనంగా సింగపూర్ తెలుగు బ్రాహ్మణ సమాజం దశ వర్ష వార్షికోత్సవము



లోకా సమస్తాః సుఖినోభవంతు సర్వేజనా సుఖినో భవంతు అనే భావనతో 10 సంవత్సరములు క్రితం ప్రారంభం అయిన సింగపూర్ తెలుగు బ్రాహ్మణ సమాజం 2 నవంబర్, 2024 నాడు దశ వర్ష వార్షికోత్సవము ఘనంగా నిర్వహించుకుంది, ఈ సందర్భంగా శ్రీ మహా త్రిపురసుందరీ సమేత శ్రీ ఉమా సహస్ర లింగార్చన పూర్వక హరిద్రా కుంకుమార్చన సహిత లక్ష బిల్వార్చన కార్యక్రమం లో స్వామి వారిని అర్చన చేసుకోవటానికి దాదాపుగా 50 మంది తెలుగు బ్రాహ్మణ రుత్వికులు పాల్గొన్నారు.

కార్తీక మాసం మొదటి రోజున చేపట్టిన ఈ కార్యక్రమము లిటిల్ ఇండియాలో, ఆర్య సమాజ్ వారి ప్రాంగణము లో 12 గంటలు పైగా నిర్వహించారు. ఉదయం 6 గంటలకు గణపతి పూజ పుణ్యాహవచనం తో మొదలుకొని మృత్తికా శోధన కార్యక్రమంతో మహాన్యాసా పూర్వకము గా భారతదేశం నుంచి తెప్పించిన శ్రేష్ఠమైన పుట్టమన్నుతో 1136 మహా పరమశివ లింగములు చేసి వాటిని సమంత్ర పూర్వకము గా మూల మంత్రము తో ఆవరణ అర్చన చేసి ఆ తరువాత అరుణపారాయణం చేసిన పిదప ఏకాదశ వార రుద్రాభిషేకం శ్రీ రుద్ర పూర్వకము గా చేసిన అనంతరం సూక్తముల పారాయణా సహితము గా వేదోక్త శాంతులయిన దశశాంతులు తో శ్రీ సహస్ర లింగేశ్వరుని సామ్రాజ్య పట్టాభిషేకం కావించుకుని, చిన్న విరామం అనంతరం 50 మంది దంపతులు కలసి లలిత సహస్రనామములతో హరిద్రాకుంకుమార్చన చేసి, అటుపిమ్మట శివ సహస్రనామ పూర్వక లక్ష బిల్వార్చనా అంతర్గత రుద్రాక్రమార్చన పూజను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చివరగా షోడశ ఉపచారా పూజ, దర్బార్ సేవతో ప్రదోష వ్రతం కార్యక్రమమును ఘనంగా ముగించారు.

# పుష్ప 2 రికార్డులు.... సంచలనాలు



టాలీవుడ్‌లోనే కాదు...బాలీవుడ్‌లో కూడా షూటింగ్ నుంచి సంచలనం సృష్టిస్తున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ అవైటెడ్ సినిమా పుష్ప 2 కోసం అందరూ ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. హ్యాట్రిక్ కాంబో దర్శకుడు సుకుమార్ తో చేసిన రెండో సీక్వెల్ సినిమా ఇది కాగా దీనిపై ఇపుడు ఊహించని లెవెల్ హైప్ అయితే నెలకొంది. ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'పుష్ప: ది రూల్'. 2021లో విడుదలై బ్లాక్ బస్టర్‌గా నిలిచిన 'పుష్ప' చిత్రానికి సీక్వెల్‌గా ఇది వస్తోంది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా, సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతోంది. రిలీజ్‌కు ముందే ఇప్పటికే పలు రికార్డులను సొంతం చేసుకున్న పుష్ప 2.. తాజాగా మరో రికార్డును ఖాతాలో వేసుకుంది. పుష్ప: ది రూల్ చిత్రం డిసెంబర్ 4న ఓవర్సీస్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది. నెల రోజులు ముందుగానే ప్రీమియర్స్ సేల్ బుకింగ్స్ ఓపెన్ చేయగా.. టికెట్స్ హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. సినిమాకు ఉన్న క్రేజ్‌తో రికార్డు స్థాయిలో టికెట్స్ అమ్ముడయ్యాయి. అత్యంత వేగంగా 15 వేల టికెట్స్ అమ్ముడైనట్లు చిత్ర యూనిట్ తెలిపింది. అమెరికాలో ఇంత వేగంగా టికెట్స్ అమ్ముడైన భారతీయ చిత్రంగా పుష్ప 2 నిలిచింది. రిలీజ్‌కు ముందే రేర్ రికార్డ్ సాధించడంతో బన్నీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు. విడుదలకు ముందే ఎన్నో రికార్డులు కొల్లగొడుతున్న పుష్ప.. రిలీజ్ తర్వాత మరెన్ని రికార్డులు సాధిస్తుందో చూడాలి.

ఇక పుష్ప 2 ట్రైలర్‌ను ఈనెలలోనే రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. దేశవ్యాప్తంగా హైదరాబాద్ సహా చెన్నై, బెంగళూరు, ముంబై, పాట్నా, కొచ్చిలో ఒకేసారి ట్రైలర్ విడుదల చేయనునట్లు తెలుస్తోంది. ప్రపంచవ్యాప్తంగా ఆరు భాషల్లో 11,500 స్క్రీన్స్‌లో పుష్ప 2ను విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారట. ఇండియాలో 6500, ఓవర్సీస్‌లో 5000 స్క్రీన్స్‌లో రిలీజ్ కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు ఏ భారత సినిమా కూడా ఈ స్థాయిలో విడుదల కాలేదని సినీ వర్గాలు అంటున్నాయి. కాగా ఇక ఈ సినిమాపై లేటెస్ట్ గా పలు ఊహించని రూమర్స్ వైరల్ గా మారిన సంగతి తెలిసిందే. ఈ సినిమాకి సంగీతం అందిస్తున్న దేవిశ్రీ ప్రసాద్ పాటలు వరకే వర్క్ చేస్తే నేపథ్య సంగీతం మాత్రం మరో సంగీత దర్శకులు బాధ్యత తీసుకోనున్నారని టాక్ వచ్చింది. అయితే మొదట థమన్ పేరు నుంచి మొదలై ఇపుడు మొత్తం ముగ్గురు సంగీత దర్శకుల పేర్లు వినిపిస్తున్నాయి. ఇక ఈ సినిమాకి థమన్ సహా రీసెంట్ "క" తమిళ్ లో "ఖైదీ", "సర్దార్" లాంటి ఎన్నో సినిమాలకి సాలిడ్ స్కోర్ అందించిన సంగీత దర్శకుడు సామ్ సి ఎస్ అలాగే కన్నడ సంగీత దర్శకుడు అజనీష్ లోక్ నాథ్ లు ఇపుడు పుష్ప 2 కోసం పలు సన్నివేశాలకి వర్క్ చేస్తున్నారని వినిపిస్తుంది. దీనితో దేవీ కాకుండా ఈ ముగ్గురూ పుష్ప 2 కోసం తమ వర్క్ ని అందించడం దాదాపు ఖాయం అని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఏదీ ఏమైనా పుష్ప 2 మాత్రం తన వార్తలతో, షూటింగ్‌లతో విడుదలకు ముందే సంచలనం సృష్టిస్తోంది.

# వరుస చిత్రాలతో మీనాక్షి చౌదరి బిజీ



టాలీవుడ్ హీరోయిన్ మీనాక్షి చౌదరి వరుస సినిమాల్లో నటించే ఆఫర్లు దకించుకుంటూ బిజిబిజీగా గడుపుతోంది. ఇటీవలే తమిళంలో ప్రముఖ హీరో శింబు హీరోగా నటిస్తున్న సినిమాలో హీరోయిన్ గా నటించే ఆఫర్ దక్కించుకుంది. ఈ చిత్రానికి గతంలో ఓ మై కడవలే (తెలుగులో ఓరి దేవుడా) చిత్రాన్ని తెరకెక్కించిన తమిళ్ ప్రముఖ డైరెక్టర్ అశ్వత్ మారిముత్తు దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా ప్రస్తుతం మీనాక్షి చౌదరి వరుస సినిమా షూటింగులతో బిజిబిజీగా గడుపుతోంది. దీంతో శింబు-అశ్వత్ సినిమా షూటింగ్ వచ్చే ఏడాది ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.

మీనాక్షి చౌదరి 2021లో సుశాంత్ హీరోగా నటించిన "ఇచ్చట వాహనములు నిలపరాదు" చిత్రంతో టాలీవుడ్ ꠰ పరించయమైంది. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా నటించిన ఖిలాడి సినిమాలో హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా ఫ్లాప్ అయినప్పటికీ మీనాక్షి చౌదరి యాక్టింగ్ కి మంచి మార్కులే పడ్డాయి. అడవి శేష్ హీరోగా నటించిన హిట్ 2 సినిమాతో తన టాలెంట్ ని నిరూపించుకుంది. ఈ సినిమా తర్వాత మీనాక్షి చౌదరి కెరీర్ పూర్తిగా మారిపోయిందని చెప్పవచ్చు. ఈ క్రమంలో స్టార్ హీరోలైన మహేష్ బాబు (గుంటూరు కారం), విజయ్ (గోట్) తదితరుల చిత్రాల్లో హీరోయిన్ గా నటించింది. ఇక విశ్వక్ సేన్ తో కలిసి మెకానిక్ రాఖీ, వరుణ్ తేజ్ తో నటించిన మట్కా సినిమాలు ఆమెకు మంచి గుర్తింపునే తీసుకువచ్చాయి. ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి, మలయాళీ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ల కాంబినేషన్ లో తెరకెక్కిన లక్కీ భాస్కర్ సినిమాలో కూడా మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటించింది.

కాగా మీనాక్షి కాలేజీ చదివే రోజుల్లోనే మోడలింగ్‌పై ఆసక్తి పెంచుకున్నారు. 2018లో ఫెమినా మిస్ ఇండియా గ్రాండ్ ఇంటర్నేషనల్ టైటిల్ గెలుచుకున్నారు. ఈ విజయంతో ఆమెకు మోడలింగ్‌లోనూ, సినీ రంగంలోనూ అవకాశాలు వెల్లువెత్తాయి. 2017లో ఇండియన్ మిలిటరీ అకాడమీ ఆటం బాల్ నైట్‌లో జరిగిన అందాల పోటీల్లో 'మిస్ ఐఎమ్‌ఏ'గా గెలవడంతో మీనాక్షి కెరీర్ ప్రారంభమైంది. మిలిటరీ కేడెట్స్‌ల శిక్షణ ముగిసిన అనంతరం వారి గౌరవార్థం ఈ ఈవెంట్‌ని నిర్వహిస్తారు. ఈ టైటిల్‌ను గెలుచుకున్న తరువాత పాటియాలాలో ఫ్యాషన్ బిగ్‌బజార్ స్పాన్సర్ చేసిన 'క్యాంపస్ ప్రిన్సెస్ 2018' పోటీల్లో పాల్గొని ఒక రీజనల్ రౌండ్‌లో విజేతగా నిలిచారు. తరువాత ఫెమినా మిస్ హర్యానా 2018 టైటిల్‌ను గెలుచుకున్నారు మీనాక్షి. ఆ తరువాత భారత్‌లో జరిగే బిగ్గెస్ట్ బ్యూటీ కాంటెస్ట్‌గా గుర్తింపు పొందిన ఫెమినా మిస్ ఇండియా 2018 కిరీటాన్ని గెలుచుకున్నారు. ఈ విజయంతో అదే ఏడాది మయన్మార్‌లోని యాంగాన్‌లో జరిగిన మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీలకు భారత్ తరపున ప్రాతిని?ధ్యం వహించే అందుకున్నారు. మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీల్లో ఫస్ట్ రన్నర్‌పగా నిలిచారు.

# ఆఫీస్ స్పేస్ మార్కెట్లో హైదరాబాద్ జోరు




దేశంలో మళ్ళీ ఆఫీసులు కళకళలాడుతున్నాయి. దీంతో ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ ఎక్కువైంది. ముఖ్యంగా టెక్నాలజీ రంగం నుంచే డిమాండ్ ఉన్నట్టు కొలియర్స్ ఇండియా డేటా తెలియజేసింది. ఆ తర్వాత బీఎఫ్ఎస్ఐ కంపెనీలు, ఫ్లెక్స్ స్పేస్ ఆపరేట్ల నుంచి లీజ్ ఒప్పందాలు అధికంగా జరిగాయి. "గడిచిన 2,3 ఏళ్లలో వివిధ రంగాలు, విభిన్న మార్కెట్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ ఎంతో ఆకర్షణీయంగా ఉంది. లీజింగ్ మార్కెట్ ఏటేటా కొత్త గరిష్టాలకు చేరుకుంటోంది. 2024లోనూ అధిక డిమాండ్, సరఫరా కనిపిస్తోంది"అని కొలియర్స్ ఇండియా ఆఫీస్ సర్వీసెస్ ఎండీ అర్పితా మల్హోత్రా తెలిపారు. ఆఫీస్ స్పేస్ డిమాండ్ బలంగా కొనసాగుతోంది. దేశవ్యాప్తంగా ఆరు ప్రముఖ పట్టణాల్లో 17.3 మిలియన్ చదరపు అడుగుల (ఎస్ఎఫ్‌టీ) స్థూల లీజింగ్ నమోదైంది. క్రితం ఏడాది ఇదే కాలంలో లీజింగ్ పరిమాణం 13.2 మిలియన్ ఎస్ఎఫ్‌టీ కంటే 31 శాతం పెరిగినట్టు కొలియర్స్ ఇండియా విడుదల చేసిన డేటా స్పష్టం చేసింది. బెంగళూరు, హైదరాబాద్ మార్కెట్లలోనే సగం మేర లీజింగ్ నమోదు కావడం గమనార్హం.

హైదరాబాద్ మార్కెట్లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ సెప్టెంబర్ క్వార్టర్‌లో 16 శాతం పెరిగి రూ. 2.9 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో స్థూల లీజింగ్ 2.5 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది. బెంగళూరులో 6.3 మిలియన్ ఎస్ఎఫ్‌టీ లీజింగ్ జరిగింది. ఒక త్రైమాసికం వారీగా అత్యధిక లీజింగ్ ఇదే కావడం గమనించొచ్చు. క్రితం ఏడాది ఇదే కాలంలో లీజింగ్ 3.4 మిలియన్ ఎస్ఎఫ్‌టీతో పోల్చితే 85 శాతం పెరిగింది. పుణెలో స్థూల ఆఫీస్ స్పేస్ లీజింగ్ 2.6 మిలియన్ ఎ స్ఎఫ్‌టీగా ఉంది. క్రితం ఏడాది ఇదే కాలంలో ఒ క మిలియన్ ఎస్ఎఫ్‌టీ లీజింగ్ నమోదైంది. ముంబైలో 1.7 మిలియన్, చెన్నైలో 1.4 మిలియన్ ఎస్ఎఫ్‌టీ చొప్పున స్థూల లీజింగ్ జరిగింది. ఢిల్లీ ఎన్‌సీఆర్ మార్కెట్లో ఆఫీస్ లీజింగ్ క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 25%పెరిగి 2.4 మిలి యన్ ఎస్ఎఫ్‌టీకి చేరుకుంది. స్థూల లీజింగ్‌లో రెన్యువల్స్, ఆసక్తి వ్యక్తీకరణ లావాదేవీలను కలపలేదు. హైదరాబాద్, బెంగళూరు, ముంబై మార్కెట్లలో ఈ ఏడాది మొదటి మూడు త్రైమాసికాల్లో ఆఫీస్ స్పేస్ డిమాండ్ 2023 మొత్తం డిమాండ్‌ను అధిగమించినట్టు చెప్పారు. సెప్టెంబర్ క్వార్టర్‌లో లీజు లావాదేవీల్లో రూ.లక్ష ఎస్ఎఫ్‌టీకి మించినవే 65 శాతంగా ఉన్నట్టు తెలిపారు.




దేశీయంగా మూడో త్రైమాసికంలో ప్రధానం నగరాల్లోని కంపెనీలు 19 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్థలాన్ని లీజ్‌కు తీసుకున్నట్లు నైట్ ఫ్రాంక్ ఇండియా తెలిపింది. 2023లో ఇదే సమయంలో అద్దెకు తీసుకున్న 16.1 మిలియన్ చదరపు అడుగుల స్థలంతో పోలిస్తే ఈసారి 18 శాతం పెరుగుదల నమోదైందని నివేదికలో పేర్కొంది. 2024 సంవత్సరం మొదటి 9 నెలల్లో 53.7 మిలియన్ చదరపు అడుగుల మేర ఆఫీస్ స్థలాన్ని లీజ్‌కు తీసుకున్నట్లు నైట్ ఫ్రాంక్ నివేదించింది.

నివేదికలోని వివరాల ప్రకారం..2024 క్యూ3లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌లు (జీసీసీ) 7.1 మిలియన్ చదరపు అడుగుల స్థలాన్ని అద్దెకు తీసుకున్నాయి. ఆఫీస్ స్పేస్‌కు మార్కెట్‌లో డిమాండ్ భారీగా పెరుగుతోంది. జీసీసీల వృద్ధి అందుకు ప్రధాన కారణంగా నిలుస్తుంది. దాంతోపాటు భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిపై కంపెనీలు దృష్టి సారిస్తున్నాయి. దేశంలో 2024 క్యూ3లో బెంగళూరు నగరం 5.3 మిలియన్ చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్ అద్దెతో మొదటిస్థానంలో నిలిచింది. ఎన్‌సీఆర్ ఢిల్లీ 3.2, ముంబయి 2.6, పుణె 2.6, చెన్నై 2.6, హైదరాబాద్‌లో 2.2 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఆఫీస్ స్పేస్‌ను లీస్‌కు తీసుకున్నారు. కొత్తగా హైదరాబాద్ నగరం 4.2, పుణె 2.7, బెంగళూరు 2.5, ఎన్‌సీఆర్ ఢిల్లీ 0.9, ముంబయి 0.8 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఆఫీస్ స్థలాన్ని నిర్మించాయి.

దేశంలో రియల్ ఎస్టేట్ మార్కెట్ బాగా పుంజుకుంటోంది. ముంబై, బెంగళూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో భూములు, అపార్ట్‌మెంట్ల ధరలు భారీగా ఉన్నాయి. అపార్ట్‌మెంట్స్ అద్దెలు కూడా ఈ నగరాల్లో అమాంతం పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా విలాస ఇళ్లకు (లగ్జరీ) డిమాండ్ బలంగా కొనసాగుతోంది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలంలో రూ.4కోట్లకు పైగా విలువైన 12,630 యూనిట్ల ఇళ్ల అమ్మకాలు నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో అమ్మకాలు 9,165 యూనిట్లతో పోల్చి చూస్తే 38 శాతం వృద్ధి నమోదైంది. ఈ వివరాలను రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ సీబీఆర్ఈ విడుదల చేసింది. హైదరాబాద్‌లో మాత్రం రూ.4కోట్లపైన ఖరీదైన ఇళ్ల విక్రయాలు 1,540 యూనిట్లుగా ఉన్నాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో కాస్త మెరుగ్గా 1,560 యూనిట్లు అమ్ముడుపోవడం గమనార్హం. "ప్రీమియం ఇళ్ల విభాగంలో డిమాండ్ పెరగడం చూస్తున్నాం. సంప్రదాయంగా మధ్యస్థ బడ్జెట్ ఇళ్ల మార్కెట్లు అయిన నోయిడా, బెంగళూరు, పుణె, చెన్నైలోనూ క్రమంగా లగ్జరీ ఇళ్ల వైపునకు వినియోగదారులు మొగ్గు చూపిస్తున్నారు. బంగళాల నుంచి ఆధునిక అపార్ట్‌మెంట్లు, పెంట్‌హౌస్‌ల వైపు మార్కెట్ మళ్లుతోంది. దీంతో లగ్జరీ ప్రాజెక్టుల్లో ప్రీమియం సౌకర్యాల కల్పన ఇతర ప్రాజెక్టులతో పోల్చితే కీలక వైవిధ్యంగా మారింది"అని సీబీఆర్ఈ ఇండియా చైర్మన్, సీఈవో అన్షుమన్ మ్యాగజీన్ తెలిపారు. ఖర్చు చేసే ఆదాయం పెరగడం, సులభతర రుణ సదుపాయాలు, ఆధునిక, సకల సౌకర్యాలతో కూడిన ఇళ్లు అటు నివాసానికి, ఇటు పెట్టుబడులకు ఆకర్షణీయంగా మారినట్టు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి.



# ONLY 2 MINUTES FROM BALANAGAR METRO STATION

ASBL LANDMARK
The Great Upgrade

Stay ahead of the traffic with effortless connectivity across the city

₹1.88 Cr
ONWARDS

## Nearby Hospitals

- Landmark Hospital
- Aster Prime Hospital
- Rainbow Children's Hospital
- Yashoda Hospital
- KIMS Hospital
- and many more




5+ Schools

8+ IT Parks

11+ Entertainment Zones

1 min from — Lakeshore Mall

2 mins from — Balanagar Metro Station

20 mins from — Hitech City

50 mins from — Airport

080 452 48944
asbl.in/landmark

TG RERA: P02200008770 | Building Permit No: 2527/GHMC/KPL/2024-BP


DIFFERENT ZONES FOR
DIFFERENT NEEDS
52000 sq. ft. of indoor amenities
& even more outdoors
ASBL
LANDMARK
The Great Upgrade
Sports Zone
For the fitness enthusiast in you, we offer multiple fitness studios, including yoga, Zumba, calisthenics, and more.
Tranquil Zone
Discover peace and serenity at our temple, which is accompanied by a cultural worksho space to celebrate traditional art forms.
Kids Zone
Where they grow as they play with a Panchatantra-themed play area that's fully padded for extra safety & more features
Practical Luxury Zone
Convenience at your doorstep, featuring a co-working space, a clinic with physiotherapy, a laundry room, and more.
Scan this QR to enjoy
the great upgrade!
080 452 48944
asbl.in/landmark
TG RERA: P02200008770
Building Permit No: 2527/GHMC/KPL/2024-BP